రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 299 సోమవారం17-11-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-

## చదివిన బడితల్లివొడిలో-చదివిఎదిగిన

# మూలాల స్మరణ -ఏసీపీ సాదుల సారంగపాణి

**-పదవ తరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ**

మహబూబాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రస్తుతం హైదరాబాద్‌లో ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న శ్రీ సాదుల సారంగపాణి తను విద్యాబుద్ధులు నేర్చుకున్న బడివొడిలోని జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు,ఎదిగిన తీరుటెన్నును విద్యార్థులకు చెప్పారు. తను చదివి ఎదిగిన నేపథ్యన్ని వివరించారు,ఎంతఎత్తు ఎదిగినా మూలాలు మరువకుండా చదువులు నేర్పిన బడికి, అందులో చదువుకునే పేద మధ్యతరగతి పిల్లలకు, క్రమశిక్షణ, క్యారెక్టర్, నిజాయితీ, నైతికత ఉంటే పైకి వస్తారని స్ఫూర్తిని, పట్టుదల నింపారు.అంతేకాదు తిరిగి సమాజానికి సేవచెయ్యాలి అని సందేశాన్ని ఇచ్చారు తన తండ్రి కీర్తిశేషులు సాదుల ముత్తయ్య గారి జ్ఞాపకార్థం, సాదుల ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ తరపున పదవ తరగతి విద్యార్థులకు ₹35,000 విలువైన స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేశారు




2

## విరుగుడు లేని విషం.. ఆముదం గింజలతో ఉగ్రవాదుల కొత్త వ్యూహం..



-ఆముదం గింజల నుంచి ప్రాణాంతకమైన రెసిన్ విషం తయారీ
-రెండు ఉప్పు రవ్వలంత పరిమాణంతోనే మనిషిని చంపగలదు
ఈ విషానికి ప్రపంచవ్యాప్తంగా ఎలాంటి విరుగుడు లేదు
-శరీరంలోకి వెళ్తే 36 నుంచి 72 గంటల్లో మరణం
ఆముదం గింజలు ఆన్‌లైన్‌లోనూ సులభంగా దొరకడంపై ఆందోళన

2

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్- ముగ్గురు మావోయిస్టులు హతం



2

## స్థానిక ఎన్నికలపై నేడు తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం..

# బీసీ రిజర్వేషన్లపై ఉత్కంఠ



ఎన్నికలు ఆలస్యమైతే కేంద్ర నిధులు నిలిచిపోయే ప్రమాదం తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ నెల 24వ తేదీలోగా ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాలని హైకోర్టు గడువు విధించిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనున్న కేబినెట్ సమావేశంలో దీనిపై చర్చించి ఒక స్పష్టత ఇవ్వనున్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను హైకోర్టు, సుప్రీంకోర్టు రెండూ పక్కనపెట్టడంతో ఎన్నికల ప్రక్రియలో ప్రతిష్ఠంభన ఏర్పడింది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించరాదన్న సుప్రీంకోర్టు నిబంధనను ఈ జీవో ఉల్లంఘిస్తోందని న్యాయస్థానాలు స్పష్టం చేశాయి. దీంతో ప్రస్తుతం అమల్లో ఉన్న 27 శాతం బీసీ రిజర్వేషన్లతో 50 శాతం పరిమితికి లోబడే ఎన్నికలు నిర్వహించాలని కోర్టులు సూచించాయి.

అయితే, 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాతే ఎన్నికలు జరపాలని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో బీసీ వర్గాలను సంతృప్తిపరిచేందుకు, ఎన్నికల్లో పార్టీ తరఫున 42 శాతం టికెట్లను బీసీలకే కేటాయించాలనే ప్రతిపాదనను కాంగ్రెస్ ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల తర్వాత కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి ఇదివరకే ప్రకటించారు.

మరోవైపు ఎన్నికలు నిర్వహించడంలో జాప్యం జరిగితే స్థానిక సంస్థలకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోయే ప్రమాదం ఉంది. ఈ పరిణామాల నేపథ్యంలో న్యాయపరమైన చిక్కులు, రాజకీయ హామీలు, పరిపాలనాపరమైన అవసరాలను బేరీజు వేసుకుని కేబినెట్ తుది నిర్ణయం తీసుకోనుంది. ఎన్నికల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పంచాయతీరాజ్ శాఖను ఆదేశించారు.

**ఈ నెల 24లోగా షెడ్యూల్ ప్రకటించాలని హైకోర్టు ఆదేశం**
**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవోను కొట్టివేసిన కోర్టులు**
**50 శాతం పరిమితికి లోబడే ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి**
**42 శాతం టికెట్లు బీసీలకు కేటాయించే యోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం**
**ఎన్నికలు ఆలస్యమైతే కేంద్ర నిధులు నిలిచిపోయే ప్రమాదం**


## మళ్లీ సీఎం నీతీశ్ కుమారేనా? ప్రమాణస్వీకారం డేట్ ఫిక్స్ అయిందా?



బిహార్‌లో అఖండ విజయం సాధించిన ఎన్‌డీఏ ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమయింది. నవంబర్ 19, 20 తేదీల్లో పట్నాలోని గాంధీ మైదాన్‌లో ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని ఎన్‌డీఏ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ సహా బీజేపీ పాలిత ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. రేపు సీఎం నీతీశ్‌కుమార్ అధ్యక్షతన జరిగే మంత్రివర్గ సమావేశం 17వ అసెంబ్లీ రద్దును ఆమోదించనుంది. తర్వాత నీతీశ్ గవర్నర్‌ను కలిసి రాజీనామా సమర్పిస్తారు.ఈ దఫా కూడా నీతీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని బిహార్ రాజకీయాల్లో చర్చ నడుస్తోంది. సీఎం పీఠం తమకే కావాలని ముందు బీజేపీ పట్టుబట్టినట్లు కనిపించినప్పటికీ నీతీశ్‌కే మరోసారి పగ్గాలు అప్పగించనున్నట్లు విశ్వసనీయవర్గాలు తెలిపాయి. జేడీయూ నుంచి 14, బీజేపీ నుంచి 15, ఎల్‌జేపీ నుంచి ముగ్గురు మంత్రులు ఉండొచ్చని ప్రచారం జరుగుతోంది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కీలకపార్టీలైన బీజేపీ 89, జేడీయూ 85, ఎల్జేపీ 19 స్థానాల్లో గెలుపొందాయి.బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ఎన్నికల సంఘం ఆదివారం గవర్నర్ రాజేంద్ర అర్లేకర్‌కు సమర్పించనుందని సంబంధిత వర్గాలు

మిగతా 2లో

## ఢిల్లీ పేలుడు ఘటన- మరో వైద్యురాలు అరెస్ట్




దేశ రాజధాని ఢిల్లీ జరిగిన పేలుడు ఘటన భారతావనిని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. ఈ ఘటనలో ఎంతో అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఇంతటి ఘోరానికి పాల్పడిన ఉన్మాదులను బయటకు లాగాలని దర్యాప్తు బృందాలు కంకణం కట్టుకున్నాయి. ఈ నేపథ్యంలోనే జమ్మూ కశ్మీర్‌లోని ఓ ప్రభుత్వ ఆస్పత్రిలో పని చేస్తున్న వైద్యురాలు ప్రియాంక శర్మను అదుపులోకి తీసుకున్నట్లు అక్కడి పోలీసులు వెల్లడించారు. ఆమె హరియాణా వాసిగా గుర్తించారు. అయితే ఇటీవల అరెస్టు అయిన నిషేధిత జైషే మహ్మద్, అన్సార్ గజ్వత్ ఉల్ హింద్ ఉగ్ర సంస్థలతో సంబంధమున్న ముగ్గురు వైద్యుల్లో ఒకరైన అదీల్ అహ్మద్‌తో ఆమెకు పరిచయం ఉన్నట్లు తెలిపారు.అనంత్‌నాగ్‌లో ప్రియాంక ఉంటున్న వసతి గృహంపై దాడి చేసి, ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ విషయంపై మరిన్ని విషయాలు తెలుసుకోవడానికి ఆమె మొబైల్ ఫోన్, సిమ్ కార్డును ఫోరెన్సిక్ బృందాలు పరిశీలిస్తున్నాయని తెలిపారు. దాదాపు 200మంది కశ్మీర్ వైద్యులపైన, దేశవ్యాప్తంగా ప్రముఖ నగరాల్లోని కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో చదువుకున్న కశ్మీర్ విద్యార్థులపైనా నిఘా పెట్టామన్నారు. మరోవైపు ఢిల్లీలో ఎర్రకోట వద్ద ఆత్మాహుతి దాడికి పాల్పడిన బాంబర్ డాక్టర్ ఉమర్ హరియాణాలోని నూహ్‌లో కొన్ని రోజులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పేలుడుకు 10 రోజుల ముందే అక్కడి హిదాయత్ కాలనీలో

మిగతా 2లో

# చదివిన బడితల్లివొడిలో-చదివిఎదిగిన మూలాల స్మరణ -ఏసీపీ సాదుల సారంగపాణి

## -పదవ తరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

**మహబూబాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రస్తుతం హైదరాబాద్‌లో ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న శ్రీ సాదుల సారంగపాణి తను విద్యాబుద్ధులు నేర్చుకున్న బడివొడిలోని జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు,ఎదిగిన తీరుటెన్నును విద్యార్థులకు చెప్పారు. తను చదివి ఎదిగిన నేపథ్యాన్ని వివరించారు,ఎంతఎత్తు ఎదిగినా మూలాలు మరువకుండా చదువులు నేర్పిన బడికి, అందులో చదువుకునే పేద మధ్యతరగతి పిల్లలకు, క్రమశిక్షణ, క్యారెక్టర్, నిజాయితీ, నైతికత ఉంటే పైకి వస్తారని స్ఫూర్తిని, పట్టుదల నింపారు.అంతేకాదు తిరిగి సమాజానికి సేవచెయ్యాలి అని సందేశాన్ని ఇచ్చారు తన తండ్రి కీర్తిశేషులు సాదుల ముత్తయ్య గారి జ్ఞాపకార్థం, సాదుల ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ తరఫున పదవ తరగతి విద్యార్థులకు ₹35,000 విలువైన స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేశారు**

**తొలి సమయం, ప్రధాన ప్రతినిధి, మహబూబాబాద్ నవంబర్ 15:** ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ దక్షిణామూర్తి గారు హాజరై విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు.డీఈఓ దక్షిణామూర్తి గారు మాట్లాడుతూ%ప్రభుత్వ పాఠశాలలో చదివే బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగకరమని తెలిపారు.విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదిగి, సమాజంలో ఆదర్శంగా నిలవాలన్న ఆకాంక్ష వ్యక్తం చేశారు.పూర్వ విద్యార్థి అయిన ఏసీపీ సారంగపాణి గారి పరమార్థానికి తన అభినందనలు తెలిపారు.ఇలాంటి సేవాభావంతో ముందుకు వచ్చే పూర్వ విద్యార్థులు పెరగాలని, వారి సహకారంతో ప్రభుత్వ పాఠశాలలు మరింత బలపడతాయని అన్నారు. ఏసీపీ సాదుల సారంగపాణి గారు మాట్లాడుతూనేను కూడా మీలాంటి విద్యార్థిగా ఈ పాఠశాలలోనే చదువుకున్నాను.నేడు ఈ స్థాయికి రావడానికి కారణం నా గురువులు, వారి ఆశీస్సులు అన్నారుమీరు కూడా భవిష్యత్తులో మంచి స్థానాల్లో నిలవాలంటేపెద్దలను, గురువులను గౌరవించాలి,చెడు స్నేహాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి,మీ లక్ష్యంపై క్రమశిక్షణతో ముందుకు సాగాలి. మీ అభివృద్ధి కోసం మా సాదుల ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుంది" అని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్నవారుటౌన్ సీఐ మహేందర్ రెడ్డి ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా డెవలప్మెంట్ కమిటీ మెంబెర్ పుట్టా శంకరయ్యజిల్లా సైన్స్ ఆఫీసర్ అప్పారావుమండల విద్యాధికారి వెంకటేశ్వర్లుప్రధానో పాధ్యాయులు బి. సిరి నాయక్ఉపాధ్యాయులు:కేదాసు వాసుదేవ్, బి. శరీరామ్, మాధవి, రామ్ మోహన్, అశోక్ రెడ్డి, ప్రతిభ, లత, శ్రీదేవి, కళ్యాణి, శోభా, జబర్ లాల్, పద్మావతి, నాగమణి, రవీందర్, నరేష్, శ్రీధర్, హేమ, రుబీనా తదితరులు పాల్గొన్నారు.





# మళ్లీ సీఎం నీతీశ్ కుమారేనా?

## ప్రమాణస్వీకారం డేట్ ఫిక్స్ అయిందా?

పేర్కొన్నాయి. ఆ తర్వాత కొత్త అసెంబ్లీ ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు పేర్కొన్నాయి. అయితే ప్రమాణస్వీకారానికి 19 లేదా 20 తేదీల్లో ఏది నిర్ణయిస్తారనే విషయం ప్రధాని నరేంద్ర మోదీ షెడ్యూల్‌పై ఆధారపడి ఉంటుందని తెలిపాయి. మరోవైపు సోమవారం జరగనున్న మంత్రివర్గ సమావేశంలో అసెంబ్లీ రద్దుకు ఆమోదం తెలిపే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత నీతీశ్ తన రాజీనామాను గవర్నర్‌కు సమర్పిస్తారు. తద్వారా కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు చర్యలు ప్రారంభమవుతాయి.

కొత్త ప్రభుత్వంలో మంత్రివర్గ కూర్పు కోసం కేంద్రమంత్రి అమిత్‌షాతో కూటమి నేతలు శనివారం సమావేశమైనట్లు తెలుస్తోంది. మంత్రివర్గంలో బీజేపీకి సింహభాగం వాటా దక్కే అవకాశం ఉన్నట్లు కూటమి వర్గాలు పేర్కొన్నాయి. తర్వాతి స్థానంలో జేడీయూ ఇతర పార్టీలు ఉన్నాయి. కేంద్ర మంత్రి చిరాగ్ పాసవాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రాం విలాస్)కి మూడు మంత్రి పదవులు ఇవ్వనున్నట్లు సమాచారం.

విజయం సాధించడంతో పెద్దఎత్తున వేడుకలు

ఇదిలా ఉండగా బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి కనీవినీ ఎరుగని రీతిలో భారీ విజయం సాధించింది. ఏకంగా 200కుపైగా స్థానాలను కైవసం చేసుకుని డబుల్ సెంచరీ సాధించింది. మొత్తం 243 స్థానాలకు గానూ 202 స్థానాల్లో గెలిచింది. గెలుపు ప్రభంజనంతో డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పాటుకు మరోసారి సిద్ధమైంది. ఎన్‌డీఏ కూటమిలోని బీజేపీ (89), జేడీయూ (85), ఎల్‌జేపీ (ఆర్‌వీ) (19), హెచ్‌ఏఎం(5), ఆర్‌ఎల్‌ఎం (4) సీట్లలో విజయం సాధించాయి. ఉపముఖ్యమంత్రులు సామ్రాట్ చౌధరీ, విజయ్ కుమార్ సిన్హాతో పాటు జానపద గాయనీ మైథిలీ ఠాకూర్, శ్రేయసి సింగ్, ప్రేమ్ కుమార్, బిజేంద్ర ప్రసాద్ యాదవ్ తదితర కీలక నేతలు గెలుపొందారు.మరోవైపు ఎన్‌డీఏ కూటమి ఘన విజయం సాధించడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా పెద్దఎత్తున వేడుకలు నిర్వహించారు. మిఠాయిలు పంచుతూ, బాణసంచా కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు. దిల్లీలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విజయోత్సవ సభలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. బిహార్ ప్రజలు ఎన్‌డీఏకు అఖండ విజయం కట్టబెట్టారని తెలిపారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్- ముగ్గురు మావోయిస్టులు హతం-

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్ చురుగ్గా సాగుతోంది. సుక్మా జిల్లాలో ఆదివారం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు హతమయ్యారు. ఆ తర్వాత మావోయిస్టుల వద్ద ఉన్న 303 రైఫిల్, బీజీఎల్ లాంచర్లు, ఇతర ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందినవారిని మిలిషియా కమాండర్, ఏరియా కమిటీ సభ్యుడైన మడ్వి దేవా, సీఎన్‌ఎం కమాండర్ పోడియం గంగి, కిష్టారం ఏరియా కమిటీ సభ్యుడు సోడి గంగిగా గుర్తించారు. ఎన్‌కౌంటర్‌లో హతమైన మావోస్టులపై చెరో రూ.5 లక్షల రివార్డు ఉందని అధికారులు తెలిపారు.

సుక్మా జిల్లాలోని భేజ్జీ, చింతగుఫా సరిహద్దు అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో జిల్లా రిజర్వ్‌గార్డ్ (డీఆర్‌జీ) ఆపరేషన్ ప్రారంభించింది. ఈ ఆపరేషన్ ఆదివారం ఉదయం తీవ్రరూపం దాల్చింది. ఈ క్రమంలో ఆదివారం ఉదయం నుంచి ఇరువైపుల నుంచి కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు హతం అయ్యారు. మృతుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు ఉన్నారు. గతంలో అమాయక ప్రజలపై జరిగిన అనేక దాడుల్లో వీరి హస్తం ఉందని అధికారులు తెలిపారు.

మరణించిన మావోయిస్టుల పేర్లు, వారి హోదాలు

మడ్వి దేవా

ఇతడు మిలిషియా కమాండర్, ప్రసిద్ధ స్నిపర్, కొంటా ఏరియా కమిటీ సభ్యుడు. మడ్వి దేవాపై రూ.5 లక్షల రివార్డు ఉంది. అనేక మంది అమాయక ప్రజలు ప్రాణాలు తీయడం, సైనికులపై దాడుల్లో మడ్వి దేవా హస్తం ఉంది.

పోడియం గంగి

సీఎన్‌ఎం కమాండర్ అయిన పోడియం గంగి, కొంటా ఏరియా కమిటీ సభ్యురాలు. ఆమెపై రూ.5 లక్షల రివార్డు ఉంది.

సోడి గంగి

సోడి గంగి కిష్టారామ్ ఏరియా కమిటీలో చురుకైన సభ్యురాలు. ఆమెపై రూడా రూ.5 లక్షల రివార్డు ఉంది.

'బస్తర్ డివిజన్‌లో చివరి అంకంలో మావోయిజం'

కాగా, సుక్మా జిల్లా ఎన్‌కౌంటర్‌పై బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ పట్టిలింగం స్పందించారు. బస్తర్ ప్రాంతంలో మావోయిజం ఇప్పుడు చివరి దశలో ఉందన్నారు. మావోయిస్టు కేడర్ హింసను విడనాడి జనజీవన స్రవంతిలో కలిసిపోవడం తప్ప వారికి వేరే మార్గం లేదని తెలిపారు. నిర్ణీత సమయంలోపు బస్తర్‌లో నక్సలిజాన్ని నిర్మూలిస్తామని అన్నారు. సైనికుల ధైర్యం మావోయిస్టుల వ్యూహాన్ని విఫలం చేసిందన్నారు. "ఈ ఎన్‌కౌంటర్ మావోయిస్టులకు మరో పెద్ద ఎదురుదెబ్బ. 2025లో ఇప్పటివరకు 233 మంది మావోయిస్టులు హతమయ్యారు. వీరిలో ఉన్నత స్థాయి కేంద్ర కమిటీ సభ్యులు, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ లీడర్లు ఉన్నారు." అని సుందర్ రాజ్ తెలిపారు.

2024లో జరిగిన మావోయిస్ట్ ఎన్ కౌంటర్లు

2024 నవంబర్ 22

సుక్మాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 10 మంది మావోయిస్టులను భద్రతా దళాలు హతమార్చాయి. ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టులలో ఒక సీనియర్ కమాండర్ కూడా ఉన్నాడు. అతడికి 60- 80 మంది సైనికులపై జరిపిన దాడుల్లో ప్రమేయం ఉంది.

2024 నవంబర్ 16

బస్తర్‌లో జరిగిన నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో ఐదుగురు మావోయిస్టులు మరణించారు. అబుజ్‌మద్ అడవుల్లోని నారాయణ్‌పుర్, కాంకేర్ సరిహద్దు ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది.

2024 అక్టోబర్ 4

ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. రాష్ట్రంలో జరిగిన అతిపెద్ద ఎన్‌కౌంటర్‌లో ఇదొకటి. అబుజ్‌మద్ అడవుల్లో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో 38 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఈ ఆపరేషన్‌ను డీఆర్‌జీ, ఎస్టీఎఫ్ బృందాలు సంయుక్తంగా చేపట్టాయి.

2024 సెప్టెంబర్ 3

దంతెవాడలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 9 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఈ ఎన్ కౌంటర్‌లో డీఆర్‌జీ, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

2024 జులై 2

నారాయణ్‌పుర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు మరణించారు.

2024 జూన్ 15

అబుజ్‌మద్‌లో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్యలు కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు మరణించారు. ఒక సైనికుడు అమరుడయ్యారు. మరో ఇద్దరు గాయపడ్డారు.

2024 జూన్ 7

నారాయణ్‌పుర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మరణించారు.

2024 మే 23

నక్సల్ ప్రభావిత నారాయణ్‌పుర్, దంతెవాడ, బీజాపుర్ సరిహద్దు ప్రాంతాలలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోలు హతమయ్యారు. అదే నెల 10న జరిగిన బీజాపుర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మరణించారు.

నారాయణ్‌పుర్, కాంకేర్ సరిహద్దులో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 9 మంది మావోయిస్టులు హతమయ్యారు. అదే నెల 16న కాంకేర్ జిల్లా పోలీసులు, సరిహద్దు భద్రతా దళం సంయుక్త ఆపరేషన్ నిర్వహించి 29 మంది మావోయిస్టులను మట్టుబెట్టాయి.

# విరుగుడు లేని విషం.. ఆముదం గింజలతో ఉగ్రవాదుల కొత్త వ్యూహం..

ఆముదం గింజలు ఆన్‌లైన్‌లోనూ సులభంగా దొరకడంపై ఆందోళన దేశంలో విధ్వంసం సృష్టించేందుకు ఉగ్రవాదులు కొత్త, అత్యంత ప్రమాదకరమైన మార్గాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. కేవలం రెండు ఉప్పు రవ్వలంత పరిమాణంతో మనిషి ప్రాణాలను తీయగల 'రెసిన్' అనే విషాన్ని ఆయుధంగా వాడేందుకు కుట్ర పన్నుతున్నారు. ఈ విషానికి ప్రపంచంలో ఎక్కడా విరుగుడు లేకపోవడం ఆందోళనను రెట్టింపు చేస్తోంది. ఇటీవల గుజరాత్ ఉగ్రవాద నిరోధక విభాగం (ఏటీఎస్) అరెస్ట్ చేసిన హైదరాబాద్‌కు చెందిన వైద్యుడు మొహియుద్దీన్, రెసిన్ తయారుచేసే పనిలో ఉన్నట్లు తేలడంతో నిఘా వర్గాలు ఉలిక్కిపడ్డాయి.

సాధారణంగా లభించే ఆముదం గింజల నుంచి రెసిన్‌ను తయారుచేస్తారు. గింజలను గుజ్జుగా మార్చి, ఒక ప్రత్యేక విధానంలో ఈ విషాన్ని సంగ్రహిస్తారు. మొహియుద్దీన్ వద్ద 4 కిలోల ఆముదం గుజ్జును పోలీసులు స్వాధీనం చేసుకోవడంతో ఈ కుట్ర బయటపడింది. మన దేశంలో ఆముదం గింజలు చాలా సులభంగా లభిస్తాయి. ఆన్‌లైన్‌లో కూడా ఎలాంటి ఆంక్షలు లేకుండా అమ్ముతుండటం ఇప్పుడు పెను ముప్పుగా మారింది. రెసిన్ పొడి, ద్రవం లేదా పొగమంచు రూపంలోకి మార్చి ఆహారం, నీటిలో కలపడం ద్వారా లేదా ఇంజెక్షన్ రూపంలో ప్రయోగించే వీలుంది.

ఎలా పనిచేస్తుంది?

వైద్య నిపుణుల ప్రకారం రెసిన్ శరీరంలోకి ప్రవేశించాక కణాలకు ప్రోటీన్ అందకుండా అడ్డుకుంటుంది. దీంతో శరీరంలోని అవయవాలు ఒక్కొక్కటిగా విఫలమై 36 నుంచి 72 గంటల్లో బాధితుడు మరణిస్తాడు. దీనికి ఎలాంటి విరుగుడు లేదని, లక్షణాల ఆధారంగా కేవలం సహాయక చికిత్స మాత్రమే అందించగలమని ఢిల్లీ గంగారామ్ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ నీరజ్ త్యాగి తెలిపారు. గతంలో బల్గేరియా తిరుగుబాటు నేత జార్జి మార్కోవ్ హత్య, అమెరికా అధ్యక్షుడికి వచ్చిన పార్శిల్‌లోనూ రెసిన్‌ను గుర్తించారు. ఇప్పుడు మన దేశంలో ఉగ్రవాదులు దీనిపై దృష్టి సారించడం భద్రతా సంస్థలకు కొత్త సవాలుగా మారింది.

# దిల్లీ పేలుడు ఘటన- మరో వైద్యురాలు అరెస్ట్

ఇల్లు అద్దెకు తీసుకున్నాడని, ఈ ఘటనకు ముందు వరకు ఆ ఇంట్లోనే ఉన్నాడని తెలిపారు.నవంబర్ 10వ తేదీన అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో అతడు తన ఐ-20 కారులో పేలుడు పదార్థాలను తీసుకొని బయల్దేరాడని చెప్పారు. వాస్తవానికి అతడు ఫిరోజ్‌పుర్‌లోని ఏటీఎం నుంచి డబ్బులు డ్రా చేయడానికి యత్నించాడని, అది సాధ్యం కాకపోవడంతో చివరికి నూహ్‌కు వచ్చి ఓ ఇల్లు అద్దెకు తీసుకొని ఉన్నట్లు దర్యాప్తు బృందాలు చెబుతున్నాయి. ఆ ఇంట్లో అతడు ఉంటున్నట్లు చుట్టుపక్కలవారికి కూడా తెలియదని పేర్కొన్నారు. ఆ జిల్లాలో ఇంటెలిజెన్స్ వర్గాలకు ఎటువంటి అనుమానం రాలేదని, స్థానికంగా ఉన్న ఓ అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్‌కు అమర్చిన సీసీ కెమెరాల్లో ఉమర్ కారు ఆ కాలనీలోకి ప్రవేశిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

దిల్లీలో ఎర్రకోటకు అతి సమీపంలో కారులో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 13 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే ఈ పేలుడుకు కారణమైన ఐ20 కారు నడిపిన వ్యక్తిని డాక్టర్ ఉమర్ నబీ అని పోలీసులు గుర్తించారు. అనంతరం అతడితో సంబంధమున్న ఐదుగురు వైద్యులను అదుపులోకి తీసుకున్నారు. వారందరికీ ఉగ్రసంస్థలతో సంబంధాలు ఉన్నట్లు తేలింది. దీంతో వారితో కలిసి చదువుకున్న, పని చేస్తున్న ఇతర డాక్టర్లపై కూడా నిఘా పెట్టారు. ఉగ్ర కుట్రలో ఫరీదాబాద్‌లోని అల్-ఫలా యూనివర్సిటీ సిబ్బంది పాత్ర ఉండడం, నిందితులకు సంబంధించిన మరో కారు కూడా అక్కడే లభ్యం కావడంతో క్యాంపస్‌లో భద్రత కట్టుదిట్టం చేయడంతోపాటు ముమ్మర తనిఖీలు చేపట్టారు.

# డాక్టర్స్ టెర్రర్ నెట్‌వర్క్- ఆత్మాహుతిబాంబర్ కోసం ఏడాదిగా అన్వేషణ!

ఫరీదాబాద్ ఉగ్ర నెట్‌వర్క్ మాడ్యూల్ కేసులో రోజుకో కొత్త కోణం వెలుగులోకి వస్తోంది. దర్యాప్తులో భాగంగా అధికారులు తాజాగా కీలక విషయాన్ని గుర్తించారు. 'ఈ టెర్రర్ మాడ్యూల్ గత ఏడాది నుంచి ఓ ఆత్మాహుతి బాంబర్ కోసం అన్వేషిస్తోంది. దిల్లీ పేలుడు కేసులో కీలక నిందితుడైన డాక్టర్ ఉమర్ నబీ దీని కోసం ముమ్మర ప్రయత్నాలు చేసినట్లు' ఓ అధికారి వెల్లడించారు. ఉమర్ ఓ కరడుగట్టిన ఉగ్రవాది అని, తమ కార్యకలాపాల కోసం ఓ ఆత్మాహుతి బాంబర్ అవసరమని అతడు పట్టుబట్టినట్లు విచారణలో తెలిసిందని పేర్కొన్నారు.

తాజాగా ఈ కేసు సంబంధించి మరో కీలక నిందితుడిని ఎన్ఐఏ అదుపులోకి తీసుకుంది. డాక్టర్ ఉమర్‌కు సహాయంగా పేలుడు సంబంధించిన కారును రిజిస్టర్ చేసిన అమీర్ రషీద్ అలీ అనే వ్యక్తిని ఎన్ఐఏ అరెస్టు చేసిందని ఫెడరల్ దర్యాప్తు సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. నిందితుడు జమ్మూ కశ్మీర్‌లోని పాంపోర్‌లోని సంబూరా నివాసిగా గుర్తించారు. అమీర్ ఉమర్‌తో కలిసి కుట్ర పన్నాడని దర్యాప్తులో వెల్లడైనట్లు అధికారులు తెలిపారు.

ఇదిలా ఉండగా ఉగ్ర నెట్‌వర్క్ కేసులో డా.ఆదిల్, డా.ముజమ్మిల్ గనాయీ తదితర నిందితులను పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు. వీరు ఇచ్చిన సమాచారం ఆధారంగా శ్రీనగర్ పోలీసులు దక్షిణ కశ్మీర్‌లోని ఖాజీగుండ్‌లో పొలిటికల్ సైన్స్ చదివిన జాసిర్ ఎలియాస్ 'డానిష్'ను అదుపులోకి తీసుకున్నారు. తాను గత ఏడాది అక్టోబర్‌లో కుల్గాంలో ఉగ్ర నెట్‌వర్క్ సభ్యులను కలిశానని, అక్కడి నుంచి తనను అల్ ఫలా విశ్వవిద్యాలయంలోని అద్దె వసతి గృహానికి తీసుకెళ్లారని జాసిర్ తెలిపినట్లు అధికారులు వెల్లడించారు. తనను జైషే మహమ్మద్ ఉగ్రసంస్థకు సహాయకుడిగా (ఓవర్ గ్రౌండ్ వర్కర్)గా ఉంచాలని టెర్రర్ మాడ్యూల్‌లోని ఇతర సభ్యులు కోరుకున్నారు. కానీ ఉమర్ మాత్రం ఆత్మాహుతి బాంబర్‌గా మారేలా తనను ఒప్పించేందుకు చాలా నెలలు ప్రయత్నించాడని జాసిర్ తెలిపాడు. అయితే ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోవడం, ఇతర కారణాలతో అతడు వెనక్కి తగ్గడంతో ఈ ఏడాది ఏప్రిల్‌లో ఆ ప్రణాళిక కార్యరూపం దాల్చలేదు.

అయితే పోలీసుల విచారణలో నిందితులు తెలిపిన వివరాల ప్రకారం, '2021లో డా.ముజమ్మిల్ గనాయీతో కలిసి తుర్కియే వెళ్లొచ్చిన తర్వాత ఉమర్‌లో మార్పు మొదలైంది. ఆ దేశంలో వారు జైషే మహమ్మద్ ప్రతినిధులను కలిసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

దిన పత్రిక
తొలి సమయం
సోమవారం17 నవంబర్ 2025

## వడ్ల మార్కెట్ కు రోడ్డు వేయించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్





తొలి సమయం శ్రీరంగపూర్ నవంబర్ 16శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో నీ దేవుని మన్యంలో సింగల్ విండో ఆధ్వర్యంలో వడ్ల మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగింది కానీ అక్కడికి వడ్లు తేవడానికి మరియు కాంటయిన వడ్లనుతీసుకుపోవడానికి లారీలకు రోడ్డు ఇబ్బందిగా ఉండడం వల్ల అది గ్రహించిన కేంద్రంలోని మండల కాంగ్రెస్ నాయకులు %జుఇ% జెడ్పిటిసి మరియు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎం రాజేంద్ర ప్రసాద్ యాదవ్ దృష్టికి తీసుకుపోగా అతను స్పందించి అక్కడ ఉన్న దృశ్యాన్ని తెలుసుకొని అతని సొంత ఖర్చులతో రోడ్డు మరియు దానికి సరిపడా కానాలను ఏర్పాటు చేసి రోడ్డు వేయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన.డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ఏఐపిసి రాష్ట్ర అధ్యక్షులు



తొలి సమయం శ్రీరంగాపూర్ నవంబర్ 16 శ్రీరంగాపురం మండలం కేంద్రంలో సూర్యవంశం సురేష్ తమ్ముడు నరేష్ వివాహ వేడుకలో డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి గారు హాజరై నూతన వధూవరులకు లకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేసినారు.

ఇటీ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ టౌన్ అధ్యక్షుడు కుమ్మరి గోవిందు, మండల ఉపాధ్యక్షులు విష్ణు, శ్రీరంగాపూర్ మాజీ ఎంపీటీసీ ఎల్ల స్వామి,శ్రీను, శ్రీరంగాపురం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోప్పరి రమేష్, కుమారి తిరుపతయ్య,ల్యాబ్ సురేష్,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న ను పరామర్శించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్



తొలి సమయం మరిపెడ నవంబర్ 16:మరిపెడ మండలం ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్నకు గాలి బ్లాడర్ స్టోన్స్ సర్జరీ చికిత్స జరిగింది అని తెలుసుకొని అనంతరం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మూడో వార్డు సీతారాంపురం కాలనీలో ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న మరిపెడ మండల ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్నను పరామర్శించిన, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్,ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని, వైద్యుల సూచనల ప్రకారం సమయానుసారంగా మందులు వాడుతూ విశ్రాంతి తీసుకోవాలని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్తగు సూచనలు తెలిపారు, వారి వెంట, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి ఆయూబ్ పాషా, మరిపెడ మున్సిపల్ మూడో వార్డు మాజీ కౌన్సిలర్ రేఖ లలిత వెంకటేశ్వర్లు, వీరబోయిన మురళి, జర్పుల, కాలు నాయక్, పానుగోతు వెంకన్న, బాలాజీ , కెలోత్ వస్రాం, శ్రీను, అరవింద్, చింత వెంకన్న కుటుంబ సభ్యులు తదితరులున్నారు

## వైట్ కాలర్ టెర్రరిస్టులపై ఫరూక్ వ్యాఖ్యల దుమారం.. బీజేపీ తీవ్ర స్పందన

జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా ఒకే రోజు రెండు వివాదాస్పద వ్యాఖ్యలు చేసి రాజకీయంగా కలకలం రేపారు. హర్యానాలో ఇటీవల పట్టుబడిన 'వైట్ కాలర్' టెర్రరిస్ట్ మాడ్యూల్‌లో డాక్టర్లు ఉండటంపై ఆయన స్పందిస్తూ, వారు ఆ మార్గాన్ని ఎందుకు ఎంచుకున్నారో లోతుగా దర్యాప్తు చేయాలని సూచించారు."చదువుకున్న డాక్టర్లు ఈ దారి పట్టడానికి కారణాలేంటి? దీని వెనుక ఎవరున్నారు? అనే విషయాలపై సమగ్రమైన విచారణ జరిపి, అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది" అని అబ్దుల్లా అన్నారు. ఈ టెర్రరిస్ట్ మాడ్యూల్ అరెస్టుల నేపథ్యంలో మరో 'ఆపరేషన్ సిందూర్' లాంటిది జరుగుతుందేమోనని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "గతంలో ఆపరేషన్ సిందూర్ వల్ల మనం సాధించింది ఏమీ లేదు. ఢిల్లీ పేలుళ్లలో మనవాళ్లు 18 మంది చనిపోయారు. పొరుగు దేశంతో సంబంధాలను మెరుగుపరుచుకోవడమే ఉత్తమం. స్నేహితులను మార్చుకోవచ్చు కానీ... పొరుగువారిని మార్చుకోలేమన్న వాజ్ పేయి వ్యాఖ్యలను ఈసందర్భంగా గుర్తు చేస్తున్నా" అని ఆయన వ్యాఖ్యానించారు.అలాగే, శుక్రవారం రాత్రి శ్రీనగర్‌లోని ఓ పోలీస్ స్టేషన్‌లో పేలుడు పదార్థాలు పేలి 9 మంది మృతి చెందిన ఘటనపై స్పందిస్తూ.. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని విమర్శించారు. ఫరూక్ అబ్దుల్లా వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది.

# వరంగల్ ను డల్లాస్ చేస్తానని ఖల్లాస్ చేసిన కెసిఆర్

### హనుమకొండ, వరంగల్ రెండు జిల్లాలను కలిపి మహానగర అభివృద్ధి చేయాలి ప్రజా సంఘాల పాత్రికేయ సమావేశంలో ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ



తొలి సమయం వరంగల్ నవంబర్ 16: త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో అధికారం చేపట్టిన కెసిఆర్ వరంగల్ మహా నగరాన్ని డల్లాస్ చేస్తానని నమ్మబలికి ఖల్లాస్ చేసి జిల్లాను అన్ని విధాల విధ్వంసం చేసి అభివృద్ధిని అడ్డుకున్నారని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. ఆదివారం బాలసముద్రంలో ప్రజా సంఘాల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా వరంగల్ ఉమ్మడి జిల్లాను ఆరు జిల్లాలుగా చేసి వరంగల్ జిల్లాతో పాటు నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధికి దూరం చేసి ప్రజలను రాజకీయంగా, సామాజికంగా అనైక్యతకు గురి చేసి ధ్వంసం చేశారని తీవ్రంగా ధ్వజమెత్తారు. 1300 సంవత్సరాల చారిత్రక నేపథ్యం, 10 వేల మందికి ఉద్యోగం కల్పించిన ఆజంజాహి మిల్లు, 10 వేల మంది పేద మహిళలకు ఉపాధి కల్పించిన బీడీ పరిశ్రమ, తోళ్ల పరిశ్రమ, ఆసియాలో అతిపెద్ద వ్యవసాయ మార్కెట్, తెలంగాణ ఉద్యమ సారథ్యం కలిగిన వరంగల్ ఉమ్మడి జిల్లాను రాజకీయ, ఆర్థిక, కాంట్రాక్టు వ్యాపార మొదలగు స్వప్రయోజనాల కొరకు ముక్కలు చెక్కలు చేసి, జైలు భూములను తాకట్టు పెట్టి వందల కోట్ల రూపాయల అప్పులు వరంగల్ ప్రజల నెత్తిన మోపి అభివృద్ధిని అడ్డుకున్న గత పాలనలో దగా పడిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికి రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పదిమంది శాసన సభ్యులను గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు.

దుష్ట పాలన అంతమై ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు కావస్తున్న సందర్భంలో ఇప్పటికైనా ఎలాంటి తత్సారం చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ముందే హనుమకొండ, వరంగల్ జిల్లాలను కలిపి వరంగల్ మహా నగరాన్ని ఒకే జిల్లా కిందకు వచ్చేట్లు ప్రకటించి ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ఉమ్మడి జిల్లా మంత్రులను, ఇంచార్జి మంత్రిని, ఎమ్మెల్యేలను, ఎంపీలను, ప్రజాప్రతినిధులు ఈ విషయమై చొరవ తీసుకొని నూతన సంవత్సర కానుకగా ఇవ్వాలని అభ్యర్థించారు. ప్రత్యేక రాష్ట్రం సాధించడానికి మలిదశ ప్రారంభం నుండి సారథ్యం వహించిన వరంగల్ జిల్లాకు ఇంతవరకు న్యాయం జరగలేదని బదులుగా కక్షతో విధ్వంసం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 73 సంవత్సరాల నుండి తెలంగాణ ప్రాంత అభివృద్ధి అంటే కేవలం హైదరాబాదు నగరం అభివృద్ధిగా మారిపోయిందని ఉత్తర తెలంగాణ ప్రాంతాన్ని విస్మరించరాదని అన్నారు.

గత పది సంవత్సరాల అభివృద్ధి గణాంకాల పరిశీలిస్తే రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా ఆరు జిల్లాలు 33 చివరి వరుసలో ఉన్నాయని ప్రొఫెసర్ వెంకట్ నారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంకా కాలయాపన చేయకుండా ఉమ్మడి జిల్లాలో కాకతీయ టెక్స్టైల్ పార్క్ సంపూర్ణ అభివృద్ధి, త్వరిత గతిన మామునూరు అంతర్జాతీయ ఎయిర్ పోర్టు నిర్మాణం, ఉత్తర తెలంగాణకు అవసరమైన అన్ని హంగులతో జైలు పునర్నిర్మాణం, పూర్తిస్థాయిలో ఐటీ పరిశ్రమ అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం చేపట్టడం పర్యాటక కేంద్రాల, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల అభివృద్ధి, హైదరాబాద్ వరంగల్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలని, 2028 లో సాధారణ ఎన్నికలకు ముందే శాస్త్ర సాంకేతిక, ఉన్నత విద్య అభ్యసంచి నిరుద్యోగులైన ఉత్తర తెలంగాణ ప్రాంత వేలాదిమంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి ఉమ్మడి జిల్లాను అభివృద్ధి చేయాలని, వరంగల్ నగరాన్ని హైదరాబాద్ తర్వాత రెండవ అతిపెద్ద నగరంగా తీర్చిదిద్దాలని ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని అభ్యర్థించారు. దేశంలో ఇప్పటికే 22 రాష్ట్రాలలో ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ సంస్థలు ఏర్పడ్డాయనీ కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో ఈ సంస్థ ఏర్పాటు చేయలేదని మంత్రులు, శాసనసభ్యులు తమ సమిష్టి కృషితో ఈ సంస్థను కాకతీయ విశ్వవిద్యాలయం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఉన్నత విద్యాసంస్థలతో పాటు అన్ని సౌకర్యాలు ఉన్న వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఏర్పాటు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సంఘాని మల్లేశ్వర్, వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు పల్లపు సమ్మయ్య, అధ్యాపకులు వీరమల్ల బాబురావు, శ్రీధర్ల ధర్మేంద్ర, న్యాయవాది రాచకొండ ప్రవీణ్ కుమార్, రైతు సంఘం నాయకులు సోమిడి శ్రీనివాస్, రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల కలయిక...

### పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్న స్నేహితులు



తొలి సమయం తొర్రూరు నవంబర్ 16 తొర్రూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2007-08 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల "ఆత్మీయ సమ్మేళనం" ఆదివారం నాడు స్థానిక తిరుమల ఫంక్షన్ హాల్‌లోఘనంగా జరిగింది. 17 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత పాత మిత్రులందరూ ఒకేచోట కలుసుకోవడంతో ఆనందోత్సాహాల మధ్య పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమానికి తమకు విద్యాబుద్ధులు నేర్పిన నాటి గురువులను పూర్వ విద్యార్థులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. గురువులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి,వారి ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా,తమ విద్యార్థులు ఉన్నత స్థాయిలో స్థిరపడటం చూసి గర్వంగా ఉందని ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఒక్కొక్కరిగా తమ పాఠశాల జీవితంలోని మధుర జ్ఞాపకాలను, అల్లరి చేష్టలను గుర్తుచేసుకుని భావోద్వేగానికి లోనయ్యారు. తాము ఈనాడు ఉన్నత స్థాయిలో ఉండటానికి గురువుల బోధనలే కారణమని కొనియాడారు. చాలా కాలం తర్వాత కలుసుకున్న మిత్రులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ ఆత్మీయ కలయిక జీవితంలో మర్చిపోలేని మధుర జ్ఞాపకంగా మిగిలిపోతుందని వారందరూ సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమం అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.

# పాలకుర్తి పీహెచ్‌సీకి లయన్స్ క్లబ్ కుర్చీలను విరాళం



### ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి

తొలి సమయం పాలకుర్తి నవంబర్ 16పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన కుర్చీలను పాలకుర్తి లయన్స్ క్లబ్ వారు విరాళంగా అందజేశారు. ఈ సేవా కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి కుర్చీలను అధికారులకు అందజేశారు. లయన్స్ క్లబ్ సభ్యులు, వైద్యసిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆరోగ్య కేంద్రంలో రోజువారీ సేవలు పొందేందుకు వచ్చే వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో ఉండటంతో కూర్చునే సౌకర్యాల లోపం గురించిన వివరాలు తెలుసుకున్న లయన్స్ క్లబ్ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కొత్త కుర్చీలతో రోగులకు విశ్రాంతి కలిగేలా వసతులు మెరుగుపడనున్నాయి..

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. పాలకుర్తి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఆరోగ్య కేంద్రంపై రోజురోజుకు ప్రజాభారం పెరుగుతున్న నేపథ్యంలో లయన్స్ క్లబ్ ముందుకొచ్చి కుర్చీలను అందజేయడం అభినందనీయం. సామాజిక సేవలో ముందున్న సంస్థలు ప్రజల అవసరాలకు అండగా నిలవడం సమాజానికి ఎంతో మేలు చేస్తుంది అని తెలిపారు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ఉదాహరణగా నిలిచే సేవా కార్యక్రమాలు చేస్తోంది. ఆరోగ్య కేంద్రాలకు ప్రజల సహకారం ఎంతో అవసరం. ప్రభుత్వం, ప్రజలు, సేవా సంస్థలు కలిసి పనిచేస్తే గ్రామీణ ఆరోగ్య రంగం మరింత బలపడుతుంది. ప్రజా సేవలో ఇలాంటి కార్యక్రమాలు ప్రేరణనిస్తాయి అని పేర్కొన్నారు.. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. వైద్య సిబ్బంది ఇద్దరు నేతలకు, లయన్స్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు..

దిన పత్రిక
తొలి సమయం
సోమవారం17 నవంబర్ 2025

## టేకులపల్లి కాలనీలో 150 కిలోవాట్ల రూఫ్ టాప్ సోలార్ ప్రాజెక్ట్



తొలి సమయం, ఇల్లందునవంబర్, 16.ఇల్లందు ఏరియాలోని టేకులపల్లి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన 150 కిలోవాట్ల రూఫ్ టాప్ సోలార్ ప్రాజెక్టును సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం నాయక్ ప్రారంభించారు. అనంతరం చైర్మన్, డైరెక్టర్ పివికే వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (ఓసి) ఎల్ వి సూర్యనారాయణ సోలాపూర్ నిర్మాణం, పనితీరు, ఉత్పత్తి,సామర్థ్యాలు వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించి ఇంజనీరింగ్ అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. తర్వాత సీఎండీ రేగళ్లపాడు లైబ్రరీ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం కి పాల్గొన్నారు. అనంతరం అక్కడ ప్రజలతో మాట్లాడి లైబ్రరీ పనులు త్వరగా జరిగేలా చూడాలన్నారు. తర్వాత ఇల్లందు ఏరియా జిఎం వి కృష్ణయ్య ని సోలార్ ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక అంశాలు, శక్తి ఆదా సామర్థ్యం, భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై విస్తృతంగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎం ఫైనాన్స్ సుబ్బారావు, ఎస్ ఓ టు జిఎం డి తుకారం, డీజీఎం( సివిల్ )రవికుమార్ ,డీ జీ ఎం , ఐ ఈ డి ప్రభాకర్, డీజీఎం (వర్క్ షాప్) నాగరాజు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పేలుళ్ల కేసులో కొత్త కోణం..

## 'మదర్ ఆఫ్ సైతాన్'

%ఢిల్లీ ఎర్రకోట దగ్గర కారుబాంబు పేలి వారం రోజులౌతోంది. 13 మందిని బలితీసుకున్న ఆ పేలుడు తీవ్రత గురించి చర్చ మాత్రం అగడం లేదు. పోలీసుల్ని సైతం విస్తుగొలిపే షాకింగ్ డీటెయిల్ మరొకటి బైటికొచ్చింది. అదే మదర్ ఆఫ్ సైతాన్..? ఏమిటా మహా సైతాన్?
నవంబర్ 10.. ఢిల్లీ ఎర్రకోట దగ్గర చాందినీ చౌక్ మార్కెట్ చౌరస్తాలో కారుబాంబు పేలుడు.. ఒక భయానక దృశ్యాన్ని మిగిల్చింది. 10 కార్లు శిథిలాల కింద మారిపోయి, 30 మంది శరీరభాగాలు చెల్లాచెదరైన ఘోర దుర్ఘటన అది. తర్వాత, నౌగామ్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన బిగ్ బ్లాస్టింగ్‌లో కూడా దాదాపుగా ఇదే సీన్. తొమ్మిదిమంది చనిపోయి, శరీరభాగాలు 300 మీటర్ల దూరంలో ఎగిరిపడ్డాయి. పేలుళ్ల తీవ్రతను బట్టి.. ఈ రెండు ఘటనలకు ఒక పోలిక ఉందన్నది ఫోరెన్సిక్ నిపుణుల అంచనా. దాని పేరే .. మదర్ ఆఫ్ సైతాన్.
పేలుళ్లకు వాడిందిఅని తెలుసు. కానీ, అందులో అమ్మోనియం నైట్రేట్ వాడినట్టు మాత్రమే ఇప్పటిదాకా తెలుసు. కాకపోతే, ఇది మిలటరీ గ్రేడ్ బ్లాస్టింగ్ అని అప్పట్లోనే అనుమానించారు. ఇప్పుడు కొత్త డౌట్లు పుట్టుకొచ్చాయి. పేలుడు కోసం అనే బ్లాస్టింగ్ మెటీరియల్ వాడినట్లు తెలుస్తోంది. ఢిల్లీ పేలుళ్ల కేసు దర్యాప్తులో వ వెలుగుచూసిన సంచలన కోణమిది.
%ు–ూ–ు–ూౌ% అంటే ట్రై అసిటోన్ ట్రై పెరాక్సైడ్. లో ఇతర రసాయనాలతోపాటు కూడా వాడినట్లు ఫోరెన్సిక్ బృందాలు పసిగట్టాయి. %×జుణ%లో 3 కిలోల అమ్మోనియం నైట్రేట్‌తోపాటు, పెట్రోల్, డీజిల్ కూడా వాడినట్లు గ్రహించారు. అన్ని రసాయనాలతో బాంబు కనీస బరువు 50 కిలోల దాకా ఉంటుంది. ఇది పేలడానికి డిటోనేటర్లు అవసరం లేదు. కరెంట్ షాక్, అధిక వేడి, చిన్నపాటి ఘర్షణ, లేదంటే ఎలక్ట్రోస్టాటిక్ డిశ్చార్జ్.. వీటిలో ఏది జరిగినా పేలిపోతుంది.ఎంత డేంజర్ అంటే, ఇది చిన్న మోతాదులో ఉన్నా, హ్యాండిల్ చేయడం కష్టం. తయారీ, రవాణా సమయంలో కూడా ఇది పేలే అవకాశం ఎక్కువగా ఉంటుంది. పర్‌ఫెక్ట్‌గా తీసుకెళ్లి పేల్చేస్తే దీని ప్రభావం %ుచీ%, అంటే ట్రై నైట్రో టాలిన్‌లో 80 శాతం దాకా ఉంటుందని ఒక అంచనా. అందుకే ప్రపంచవ్యాప్తంగా దీన్ని మదర్ ఆఫ్ సైతాన్‌గా పిలుస్తారు. భారీఎత్తున హింస చెలరేగాలంటే, మారణహోమానికి పాల్పడాలంటే ఉగ్రవాదులు దీన్నే ఎక్కువగా వాడతారు. 2001 డిసెంబర్‌లో అమెరికా విమానంలో 63 మందిని బలితీసుకున్న షూబాంబర్ ఆత్మాహుతి దాడి, 2005 జులైలో లండన్‌లో జరిగిన ఆత్మాహుతి దాడి, 2015 నవంబర్‌లో పారిస్‌లో వరుసపేలుళ్లు, 2016 బ్రస్సెల్స్‌లో జరిగిన ఆత్మాహుతిదాడి, 2017 మేలో మాంచెస్టర్ బాంబింగ్.. ఇవన్నీ %ూు్రూ% వాడకంతో జరిగినవే. ఢిల్లీ ఎర్రకోట దగ్గర జరిగిన పేలుళ్లలో కూడా జైషే ముష్కరులు మదర్ ఆఫ్ సైతాన్‌నే ప్రయోగించారా? ఖచ్చితమైన సమాచారం కోసం ప్రయత్నిస్తున్నారు ఫోరెన్సిక్ ఎక్స్‌పర్ట్స్.

## ఎర్రకోట పేలుడు.. ఘటనా స్థలంలో సైన్యం బుల్లెట్లు.. విచారణ ముమ్మరం

**ఘటనా స్థలంలో 9 ఎంఎం బుల్లెట్లు స్వాధీనం**

**బుల్లెట్లు భద్రతా సిబ్బందివి కావని నిర్ధారణ**

**రెండు కిలోల అమ్మోనియం నైట్రేట్ వాడినట్లు గుర్తింపు**




ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనపై దర్యాప్తు బృందాలు విచారణను వేగవంతం చేశాయి. ఈ కేసులో కీలక ఆధారాలు లభించాయి. ఘటనా స్థలంలో ఫోరెన్సిక్ బృందాలు మూడు బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఇవి సైనికులు వాడే 9 ఎంఎం కాట్రిడ్జ్‌లు అని వెల్లడించారు. అయితే, ఆ ప్రదేశంలో ఎలాంటి తుపాకీ లభ్యం కాలేదని స్పష్టం చేశారు.ఘటనా స్థలంలో భద్రతా విధుల్లో ఉన్న పోలీసులు, భద్రతా సిబ్బందికి అందించిన బుల్లెట్లను పరిశీలించామని, స్వాధీనం చేసుకున్న బుల్లెట్లు వారికి సంబంధించినవి కావని పోలీసులు ధ్రువీకరించారు. దీంతో భద్రతా బలగాలు వాడే బుల్లెట్లు అక్కడికి ఎలా వచ్చాయనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. దీనిపై స్పష్టత కోసం స్థానికంగా ఉన్న సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.సోమవారం ఎర్రకోట మెట్రోస్టేషన్ సిగ్నల్ వద్ద జరిగిన ఈ పేలుడులో సుమారు రెండు కిలోల అమ్మోనియం నైట్రేట్‌ను ఉపయోగించినట్లు ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ అధికారులు నిర్ధారించారు. ఘటనా స్థలం నుంచి ఇప్పటివరకు దాదాపు 40 నమూనాలను సేకరించారు. వీటిలో బుల్లెట్లతో పాటు రెండు వేర్వేరు రకాల పేలుడు పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న ఉమర్ నబీతో సంబంధం ఉన్న మరికొందరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కారులో ఇంకా ఎవరైనా ఉన్నారా, పేలుడు పదార్థాలను ఎక్కడ నింపారనే వివరాలను రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నారు.

# ప్రజల ఆశీర్వాదం ప్రజా ప్రభుత్వానికె మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.




తొలి సమయం ఇల్లందువంబర్, 16. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆశీర్వాదం ప్రజా ప్రభుత్వానికి ఉందని ,అందులో భాగంగానే సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళల భావించి ముందుకు సాగుతున్నామని మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఇల్లందులో సత్యనారాయణపురం, నెంబర్ 2 బస్తి ఎన్జీవోస్ కాలనీలలో వంతెనలు , ఆర్ అండ్ ఆర్ కాలనీలో సి సి రోడ్లు,జంక్షన్ అభివృద్ధి పనులకు మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ప్రభుత్వ వైద్యశాలలో రక్త నిల్వ, కేంద్రం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ప్రజాపాలన కొనసాగుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలనన్నుటిని అమలు చేస్తున్నందునే ప్రజల మన్ననలు పొందుతున్నామని, అందుకు తార్కానమే జూబ్లీహిల్స్ ఫలితం అని పేర్కొన్నారు .ఇల్లెందు అభివృద్ధి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ,అందులో భాగంగానే అధికంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పనులకు శ్రీకారం చూడుతున్నట్లు పేర్కొన్నారు . ప్రభుత్వ వైద్యశాలలో ఐసీయూ ,ఆపరేషన్ గది ,వెయిటింగ్ హోల్, షెడ్ నిర్మాణానికి, అంబులెన్స్ ఇవ్వాలని ఐటిడీఏ పీవో రాహుల్ కు మంత్రి ఆదేశాలు జారీ చేశారు, 15 రోజుల్లో పనుల పురోగతి కనిపించాలని అన్నారు. నూతన వంద పడకల వైద్యశాల నిర్మాణంలో సైతం త్వరితగతిన పూర్తి చేయిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం వైద్యశాలలో వైద్య సేవలు అందిస్తున్న వైద్యులకు ,సిబ్బందికి, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ , ఇల్లందుఎమ్మెల్యే కోరం కనకయ్య, పిఓ రాహుల్, ఎస్పీ రోహిత్ రాజు, ఆర్డిఓ మధు ,మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు ,డిసిహెచ్ఎస్ రవిబాబు, సుబ్రహ్మణ్యం, డాక్టర్ హర్షవర్ధన్, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు , మాజీ వైస్ చైర్మన్ జానీ ,యదల్లపల్లి అనసూయ, నాయకులు సూర్యం, మండల రాము , మాజీ సర్పంచ్ కల్తి పద్మ ,మాజీ ప్రజాప్రతినిధులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లందు లో ఆర్యవైశ్యుల వనభోజనాలు.

**ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి.**

**ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య.**




తొలి సమయం, ఇల్లందునవంబర్, 16. ఆర్యవైశ్య మహాసభబి వాసవి క్లబ్ ఇల్లందు ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని రొంపేడు సమీపంలో బి. సైదులు మామిడి తోటలో ఆర్యవైశ్యుల వనభోజన మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ మహోత్సవం ఆర్యవైశ్యులకు అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందని, రాజకీయంగా ఆర్యవైశ్యులు ఎదగాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పిలుపునిచ్చారు. చట్టసభలలో వారి ప్రాతినిధ్యం పెరగాలని ఆకాంక్షించారు.వ్యాపార క్షేత్రంతో పాటు ప్రజాక్షేత్రంలో కూడా ఆర్యవైశ్యులు తమ ప్రభావాన్ని చూపించాలని పిలుపునిచ్చారు.ఆయా కులాలు, సంఘాలలో సమైక్యత చాటడా నికి కార్తీక మాస వనభోజనాలు చక్కగా తోడ్పడుతాయని వక్తలు పేర్కొన్నారు.వనభోజన కార్యక్రమమాలు నిర్వహిస్తే ఐక్యత నెలకొంటుంద న్నారు.ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఇల్లందు పట్టణం, మండలంలోని అన్ని ప్రాంతాల నుండి ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో వన భోజనాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆట పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఆర్య వైశ్యులు తమ కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడిపారు. ముందుగా పూజాది కార్యక్రమాలు నిర్వహించి ఉసిరి ఫలాలపై ఒత్తులు వెలిగించి, భక్తి ప్రపత్తులతో కార్తీక సమారాధన చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్ర భాను ,ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ,ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు అర్వపల్లి రాధాకృష్ణ, యువజన సంఘం అధ్యక్షులు నరేంద్రల అను, జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, వాసవి క్లబ్ అధ్యక్షుడు భోనగిరి రవి కిరణ్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, కండె రమేష్, తాటిపల్లి సుబ్బారావు, యెలుగూరి మధుబాబు, గందె సురేష్, సైఫా రాజశేఖర్, పుల్లూరు సతీష్, రామిడి శంకర్, భోనగిరి రమేష్, పసుమర్తి వాసు, కటకం బాలకృష్ణ, సత్య సుందర్ తదితరులు పాల్గొన్నారు.




# ఏ టెక్నాలజీ లేని నాడే ఇంజనీర్లుగా వెలసిల్లినది విశ్వబ్రాహ్మణులే




**ఏ డిగ్రీ పట్టాలు లేకపోయినా భవిష్యత్తును వర్ణించినది పోతులూరి వీర బ్రహ్మంగారే నని కొనియాడిన కూనం నేని**

తొలి సమయం, కొత్తగూడెం నవంబర్, 16.

ఏ టెక్నాలజీ లేని నాడే ఇంజనీర్లుగా చలామణి అయినది ఒక్క విశ్వబ్రాహ్మణులు మాత్రమేనని ,అలాగే ఏ పట్టాలు డిగ్రీలు లేకుండానే ప్రపంచ భవిష్యత్తును వర్ణించి, కాలజ్ఞానాన్ని నేటి తరానికి అందించిన ఘనత పోతులూరి వీర బ్రహ్మం గారేనని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కొనియాడారు. ఆదివారం లక్ష్మీదేవి పెల్లి మామిడి తోటలో జరిగిన విశ్వబ్రాహ్మణ కార్తిక వన సమారాధనలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కూనంనేని మాట్లాడుతూ ఏ డిగ్రీలు ,పీజీలు లేకుండానే ఆ రోజుల్లోనే గొప్ప గొప్ప శిల్పాలు, గొప్ప గొప్ప మేడలు, మిద్దెలు నిర్మించిన ఆనాటి ఇంజనీర్లుగా రూపొందిన ఘనత విశ్వబ్రాహ్మణులదే అన్నారు. భూమిపై హక్కులు లేని వర్గంగా, శ్రమ పెట్టుబడిగా పెట్టి వెనుకబడిన వర్గాలుగా మిగిలిపోయారని, ప్రభుత్వాలు మీ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. మీ హక్కుల సాధన కోసం కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడూ మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు . సిపిఐ శాసనసభ్యుడుగా మీకు నియోజకవర్గంలో ఏ కష్టం వచ్చినా నేను అందుబాటులో ఉంటానని, అలాగే విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీకి ఒక కమ్యూనిటీ హాల్ మంజూరు కి నా వంతు కృషి చేస్తానని సభాముఖంగా ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కందుకూరి శివప్రసాద్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ మునిగడప పద్మ, విశ్వబ్రాహ్మణ సంఘం కార్యదర్శి పొన్నూరు ప్రేమ చారి ,వేమన చారి, నవీన్ చారి ,అప్పారావు, నాయకులు కోడూరు నాగేశ్వరరావు ,చిట్టి మల్ల బ్రదర్స్ ,విజయగిరి శ్రీనివాస్ ,రామాచారి, మహిళలు విజయ గిరి రామ మరియు సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


దిన పత్రిక
తొలి సమయం
సోమవారం17 నవంబర్ 2025

# తలనొప్పిని తేలిగ్గా తీసుకోవద్దు!

**బ్రెయిన్ ట్యూమర్...**

తలనొప్పే కదా అనుకుంటే దాని వెనుక ప్రమాదం ఉండొచ్చు. మందులు వాడినా తలనొప్పి తగ్గదు. కాని పెరుగుతూ ఉంటుంది. రెండు వారాల వరకు అలాగే ఉందంటే మెదడులో ఏ కణితో ఉందేమో అని అనుమానించాలంటున్నారు వైద్యులు. మెదడులో ఏర్పడిన కణితివల్ల ఇంట్రా క్రేనియల్ ప్రెషర్ పెరిగి, ఆయా నరాలపై ప్రభావం పడుతుంది. అందుకే తలనొప్పితో పాటు వాంతులు, చూపు మసకబారడం, ఫిట్స్ లాంటివి వస్తాయి. వీటిని ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దు.

మెదడులో ఏర్పడే కణితులు క్యాన్సర్ వల్లనే కాదు.., క్యాన్సర్ కాని కణుతులు కూడా ఏర్పడవచ్చు. వీటిని బినైన్ ట్యూమర్లు అంటారు. మెనింజోమాస్, ష్వానోమాస్, పిట్యుటరీ ట్యూమర్లు సాధారణంగా బినైన్ కణితులే ఉంటాయి. గ్లయోమాస్, మెడ్యులో బ్లాస్టోమాస్, లింఫోమాస్ లాంటివి క్యాన్సర్ కణుతులు. ట్యూమర్ ఏర్పడిన భాగాన్ని బట్టి క్యాన్సర్ల పేర్లు ఉంటాయి. న్యూరోఎపిథీలియల్ కణజాలాల నుంచి పుట్టేవి సాధారణంగా గ్లయల్ ట్యూమర్లు అయి ఉంటాయి. వీటిలో ఆస్టియోసైటోమాస్, ఆలిగోడెంట్రో గ్లయోమాస్, ఎపెన్డైమోమాస్ ప్రధానమైనవి. ష్వానోమాస్, న్యూరోఫైబ్రోమాస్ కణుతులు క్రేనియల్ లేదా స్పైనల్ నరాల నుంచి పుడుతాయి. మెదడు పొరలనుంచి పుట్టేవి మెనింజోమాస్. పిట్యుటరీ గ్రంథిలో రెండు రకాల కణుతులు ఏర్పడుతాయి. కొన్ని గ్రంథి పనితీరును దెబ్బతీస్తాయి. కొన్ని నాన్ ఫంక్షనల్ భాగాల్లో ఏర్పడుతాయి. ఫంక్షనల్ ట్యూమర్లు – ప్రొలాక్టినోమాస్, గ్రోత్ హార్మోన్ సెక్రిటింగ్ ట్యూమర్లు. కాగా నాన్ ఫంక్షనల్ ట్యూమర్లను అడినోమాస్ అంటారు. ఇవి గాకుండా లింఫోమాస్, జెర్మ్ సెల్ ట్యూమర్లు, మెటాస్టాటిక్ ట్యూమర్లు కూడా మెదడులో ఏర్పడుతుంటాయి.



**లక్షణాలు...**

మెదడు పై భాగం (సుప్రా టెంటోరియల్ విభాగం – సెరిబ్రమ్)లో అంటే ఫ్రంటల్ లోబ్‌లో కణితి ఏర్పడినప్పుడు జ్ఞాపక శక్తి తగ్గిపోతుంది. ప్రవర్తనలో మార్పులు, మూత్ర విసర్జనలో సమస్యలు, కాళ్లూచేతులు బలహీనం అవుతాయి. మాటపై కూడా ప్రభావం పడుతుంది. పెరిటల్ లోబ్‌లో కణితి ఉంటే స్పర్శ దెబ్బతింటుంది. చేతితో ఏదైనా పట్టుకున్నా స్పర్శ తెలియదు. టెంపోరల్ లోబ్‌లో కణితి ఉంటే వినికిడి, వాసనలకు సంబంధించిన సమస్యలు వస్తాయి. ఏ శబ్దమూ లేకపోయినా ఏదో వినిపిస్తుంది. ఏమీ లేకపోయినా వాసన వస్తుంది. ఆక్సిపీటల్ లోబ్‌లో కణితి ఉంటే ద ృష్టి క్షేత్రంలో లోపాలు వస్తాయి. ఎదురుగా ఉన్నది మొత్తం కనిపించదు.

మెదడు కింది భాగంలో (ఇంట్రా టెంటోరియల్ విభాగం – బ్రెయిన్ స్టెమ్, సెరిబెల్లమ్, క్రేనియల్ నరాలు) కణితి ఏర్పడినప్పుడు నడకలో సమస్య అంటే సరిగ్గా నడవలేరు. తూలుతూ ఉంటారు. మింగడం, మాటలో సమస్య ఉంటుంది. కంట్రోల్ లేకుండా కళ్లు పైకీ కిందకీ, పక్కలకీ కదిలిస్తుంటారు. (నిస్టేగ్మస్).

**చికిత్స...**

ముందుగా మెదడుకు సిటి స్కాన్ చేస్తారు. ఆ తరువాత కణితి ఏ గ్రేడ్‌లో ఉందో తెలుసుకోవడానికి కాంట్రాస్ట్‌తో ఎంఆర్ఐ చేస్తారు. ఒకవేళ అది మెటాస్టాసిస్ అని బయటపడితే ఏ అవయవం దగ్గర కణితి మొదలైందో తెలుసుకోవడానికి పెట్–సిటి చేస్తారు. సాధారణంగా 3 సెంటీమీటర్ల సైజు కన్నా చిన్నగా ఉండే ట్యూమర్లకు, ష్వానోమాస్‌కి సర్జరీ అవసరం ఉండదు. రేడియోథెరపీతో చికిత్స చేస్తారు. సర్జరీని జనరల్ అనెస్తీషియాలో చేయొచ్చు. లేదా అవేక్ సర్జరీ కూడా చేయొచ్చు. దీన్ని అవేక్ క్రేనియాటమీ అంటారు. కదలికలను కంట్రోల్ చేసే మోటార్ భాగంలో అంటే ఫ్రంటల్ లోబ్‌లో కణితులు ఏర్పడినప్పుడు జనరల్ అనెస్తీషియా ఇవ్వడం కన్నా అవేక్ క్రేనియాటమీ మంచి ఫలితాన్ని ఇస్తుంది. కణితిలో కొంచెం భాగం తీసేసి పేషెంట్ మెలకువతో ఉంటాడు కాబట్టి కాళ్లూ చేతుల కదలిక ఎలా ఉందో చెక్ చేయడం దీనివల్ల సాధ్యమవుతుంది.

కొన్నిసార్లు కణితిని తీయడానికి ముట్టుకోగానే కదలిక ప్రభావితం కావొచ్చు. ఇలాంటప్పుడు దాన్ని శస్త్రచికిత్సతో తీయకుండా, కీమో లేదా రేడియేషన్ ఇస్తారు. కదలికలు దెబ్బతినకుండా సర్జరీ చేయడం ఈ విధానంలో సాధ్యపడుతుంది.

**స్టీరియోటాక్టిక్ బయాప్సీ...**

పుర్రె తెరువకుండా దాదాపు 2 మి.మీ. రంధ్రం చేసి, దాని గుండా చిన్న సూదిని పంపి చేసే బయాప్సీ ఇది. ఈ విధానంలో మొదట తలకు ఒక ఫ్రేమ్ ఫిక్స్ చేస్తారు. లోకల్ అనెస్తీషియా ఇస్తారు. తరువాత సిటి/ఎంఆర్ఐ చేస్తారు. అప్పుడు కొన్ని కొలతల ఆధారంగా సూదిని ఎక్కడి నుంచి, ఎంత పొడవు వరకు లోపలికి పంపాలనేది నిర్ణయిస్తారు. ఆ సూదితో బయాప్సీ తీస్తారు.





స్టీరియాటాక్టిక్ బయాప్సీ సాధారణంగా వ ృద్ధులు, జనరల్ అనెస్తీషియా ఇవ్వలేని వాళ్లకు, ఎక్కువ చోట్ల కణితులున్నవాళ్లకు, కణితి మెదడులో లోతుగా, లోపలి కణజాలాల్లో ఏర్పడినప్పుడు, మోటార్ కార్టెక్స్, థాలమస్, బ్రెయిన్ స్టెమ్ లాంటి కీలకమైన భాగాల్లో కణితులు ఏర్పడినప్పుడు ఈ రకమైన బయాప్సీ చేస్తారు. సాధారణంగా మెదడులో లోతుగా ఉన్న కణజాలాల్లో ఏర్పడే కణితులు క్యాన్సర్‌వే అయివుంటాయి. వీటికి కీమో లేదా రేడియేషన్ ఇస్తారు. ఎక్కువ చోట్ల కణితులుండడానికి కారణం టిబి అవ్వొచ్చు.

**కారణాలు...**

డిఎన్ఎలో ఉత్పరివర్తనాలు (మార్పులు) సంభవించడం ట్యూమర్ సప్రెసార్ జీన్స్ (పి53) ఇన్‌హిబిషన్ వల్ల అసాధారణ పెరుగుదల కనిపిస్తుంది.

**వంశపారంపర్య కారణాలు –** న్యూరోఫైబ్రోమాస్, వాన్ హిప్పెల్ లిండో (విహెచ్ఎల్) సింక్రోమ్ లాంటివి తీవ్రమైన గాయాలు (ట్రామా)

**ఆధునిక సర్జరీలు**

**మైక్రోస్కోపిక్ సర్జరీ –** మెదడు లోపలి భాగాలను మాగ్నిఫై చేసి చూపిస్తుంది కాబట్టి నార్మల్‌గా ఉన్న మెదడు కణజాలానికి, ట్యూమర్ కణజాలానికి మధ్య తేడా స్పష్టంగా తెలుస్తుంది.

**ఎండోస్కోపిక్ సర్జరీలు –** పిట్యుటరీ కణితులకు ముక్కులో నుంచి వెళ్లి కణితి తీస్తారు.

**అల్ట్రాసోనిక్ యాస్పిరేటర్**


**ఇంట్రా ఆపరేటివ్ ఎంఆర్ఐ –** సర్జరీ తరువాత ఆపరేషన్ బెడ్ మీదనే ఎంఆర్ఐ చేసి ఇంకా ఎంత ట్యూమర్ తీయాలి అనేది చూసుకోవచ్చు. రికరెన్సీ తగ్గించొచ్చు.

**న్యూరో నావిగేషన్ –** తలపై ప్రోబ్ పెట్టగానే ట్యూమర్ ఏ భాగంలో ఉందో చూపిస్తుంది. కాబట్టి ట్యూమర్ ఉన్న భాగంలోనే కట్ చేసి ఆపరేషన్ చేయొచ్చు. మొత్తం ఓపెన్ చేయాల్సిన అవసరం ఉండదు.

**సర్జరీ తరువాత...**

బయాప్సీలో కణితి బినైన్ దా, క్యాన్సర్‌దా అనేది తెలిసిపోతుంది. బినైన్ ట్యూమర్ అయితే 6 నెలలకు ఒకసారి ఫాలోఅప్‌కు రమ్మంటారు. క్యాన్సర్ కణితి అయితే రేడియేషన్, కీమోథెరపీ కోసం క్యాన్సర్ స్పెషలిస్టు దగ్గరికి పంపిస్తారు.

# మానసిక సమస్యల్లో మన దేశమే టాప్!...



శరీరానికి ఏ చిన్న దెబ్బ తగిలినా డాక్టర్ దగ్గరికి పరుగులు తీస్తాం. అదే.. మనసుకు గాయమైతే ఏడుస్తూ కూచుంటాం. అందుకే మనదేశంలో మానసిక సమస్యలు, డిప్రెషన్లు, ఆత్మహత్యలు, సైకోపతిక్ సమస్యలు ఎక్కువౌతున్నాయి. ప్రపంచంలోనే చైనాతో పాటుగా ఈ అంశంలో మనమే ముందున్నామని, ఇప్పటికైనా మేల్కోవాలని సూచిస్తున్నాయి ఇటీవలి అధ్యయనాలు. ప్రపంచవ్యాప్తంగా మానసిక సమస్యలున్నవాళ్లు చికిత్స తీసుకోకుండా ఉన్నవాళ్లలో మూడొంతుల మంది ఇండియా, చైనా దేశాల్లోనే ఉన్నారని ఇటీవలి అధ్యయనంలో తేలింది. లండన్ స్కూల్ ఆఫ్ హైజిన్ అండ్ ట్రాపికల్ మెడిసిన్‌కి చెందిన ప్రొఫెసర్ విక్రమ్ పటేల్ బ ృందం నిర్వహించిన అధ్యయనంలో ఆలోచించాల్సిన అంశం వెలుగుచూసింది. ఈ అధ్యయన ఫలితాలను ప్రముఖ అంతర్జాతీయ పత్రిక లాన్సెట్ ప్రచురించింది. ఇండియా, చైనా దేశాల్లో కలిపి 2.5 బిలియన్లకు పైగా జనాభా ఉంది. అంటే ప్రపంచ జనాభాలో ఇది 38 శాతం. మానసిక, న్యూరలాజికల్ సమస్యలతో ఉన్నవాళ్లలో మూడొంతుల మంది ఈ రెండు దేశాల్లోనే ఉన్నారు. అంటే అభివ ృద్ధి చెందిన దేశాల్లో కన్నా ఈ సంఖ్య ఎక్కువ. వీళ్లు చికిత్స తీసుకోకుండా ఇలాగే ఉంటే 2025 నాటికి 39.6 మిలియన్ల సంవత్సరాల ఆరోగ్యకరమైన జీవితాన్ని చైనీయులు, 38.1 మిలియన్ సంవత్సరాల ఆరోగ్యకరమైన జీవితాన్ని భారతీయులు కోల్పోతారని అధ్యయనకారులు హెచ్చరిస్తున్నారు. మానసిక వైద్యం కోసం తగినంత బడ్జెట్ లేకపోవడం, మానసిక వైద్య నిపుణులు చాలా తక్కువ సంఖ్యలో ఉండడం, గ్రామాల్లో మానసిక సేవలు లభించకపోవడం లాంటి కారణాలు ఒక ఎత్తయితే, మానసిక వైద్యం పట్ల ఉన్న అనేక రకాల అపోహలు ఈ పరిస్థితికి మరో కారణం. చైనాలో సైకోటిక్ వ్యాధులతో బాధపడుతున్నవాళ్లలో 40 శాతం మందికి చికిత్స అందడం లేదు. కాగా, మనదేశంలో ప్రతి 10 మందిలో ఒకరికి మాత్రమే సరైన మానసిక వైద్యం అందుతోంది. శరీరానికి వైద్యం ఎంత అవసరమో, మానసికమైన సమస్యలకు కూడా వైద్యసహాయం అంతే ముఖ్యమని ఇప్పటికైనా అర్థం చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

## రక్తాన్ని పెంచే ఇనుము సులభంగా శరీరానికి చేరాలంటే...




ఆడపిల్లల్లో రక్తహీనత అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఎదిగే వయసులో సరైన పోషకాలు అందకపోతే తరువాత రకరకాల సమస్యలు వస్తాయి. ఆడపిల్లలకు రక్తవ ృద్ధిని పెంచే ఇనుము ఉండే ఆహారం ఎక్కువగా ఇవ్వాలి. అయితే చాలా సందర్భాల్లో ఇనుము ఎక్కువగా లభించే బీట్‌రూట్లు, చిక్కుళ్లను తరచూ తీసుకున్నా రక్తవ ృద్ధి కనిపించదు. ఇందుకు కారణం చిన్న పొరపాట్లే. అందుకే...

– సాధారణంగా చికుక్కళ్ల వంటి కూరగాయల కన్నా చేపలు, ఇతర మాంసాహారం ద్వారా లభించే ఇనుమును మన శరీరం చాలా త్వరగా, ఎక్కువగా గ్రహిస్తుంది. కాబట్టి కూరగాయలతో పాటు కొద్ది మాంసాహారాన్ని కూడా తీసుకుంటే ఇనుము శోషణ బాగుంటుంది.

– కూరగాయల నుంచి శరీరానికి ఇనుము సులభంగా చేరాలంటే వీటితో పాటు విటమిన్–సి లభించే నారింజ, బత్తాయి, టొమాటో వంటి సిట్రస్ పండ్లు కూడా తీసుకోవాలి. సిట్రస్ ఫలాలు ఇనుము శోషణను వేగవంతం చేస్తాయి. భోజనం కాగానే ఈ పండు తీసుకుంటే బావుంటుంది.

– గోధుమ అన్నం, వరి, జొన్నలు, సజ్జలు, చింతపండు వంటి వాటిలో ఉండే టానిన్లు ఆకుకూరల నుంచి లభించే ఇనుము శరీరానికి చేరకుండా అడ్డుకుంటాయి. కాబట్టి ఆకుకూరలను పైవాటితో కలిపి తీసుకోకూడదు.

– అల్పాహారం లేదా భోజనం చేయగానే టీ, కాఫీలు తాగడం చాలామందికి అలవాటు. కాని ఇవి ఇనుమును శరీరం గ్రహించకుండా ఆటంకపరుస్తాయి. కాబట్టి ఈ అలవాటును మానుకోవడం మంచిది.



## ఇవి తింటే.. ఆరోగ్యం మీ వెంటే..!

పండ్లు, కాయగూరలు, గింజలు, పప్పులు, కందమూలాలు, సుగంధ ద్రవ్యాలు ప్రక ృతి మనకు అందించిన ఆరోగ్యవరాలు. ఆయా సీజన్లలో పండే పండ్లను తినడం అంటే ఆరోగ్యాన్ని పెంచుకుంటున్నట్టే. అన్నంతో పాటుగా ప్రక ృతిసిద్ధమైన పండ్లు, కూరగాయలు, ఇతర త ృణధాన్యాలను ఆహారంగా తీసుకుంటే శరీరానికి కావలసినన్ని పోషకాలు సంపూర్ణంగా లభిసాయి. ఇదే ఉత్తమమైన, ఆరోగ్యకరమైన జీవనవిధానమని ప్రక ృతి వైద్యం చెబుతుంది. కొన్ని రకాల ఆహారపదార్థాలు మిగిలిన వాటితో పోలిస్తే చాలా తేలిగ్గా మనకు కావాల్సిన పోషకాలను అందించడంలో సహాయపడతాయి. అలాంటి వాటిలో కొన్ని...

ఉసిరికాయలు : వీటిని ఆహారంలో తీసుకుంటే చెడుకొవ్వును, రక్తంలోని చక్కెరను, ట్రైగ్లిజరైడ్స్‌ను తగ్గిస్తాయి. అంతేగాక వీటిలో సి–విటమిన్ పుష్కలంగా ఉంటుంది. వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది.

ఎలా తినాలి? : ప్రతిరోజూ ఒక టేబుల్‌స్పూన్ ఉసిరి రసాన్ని తేనెతో కలిపి సలాడ్ చేసుకుని తినవచ్చు. లేదా ఉసిరిరసాన్ని నీళ్లలో కలుపుకొని ఉదయంపూట తాగవచ్చు.

చిక్కుళ్లు : బీన్స్‌లోని ప్రొటీన్లు, పీచు బరువును నియంతిచుకోవడానికి తోడ్పడతాయి. గుండెజబ్బు, క్యాన్సర్ లాంటి వ్యాధులను నివారిస్తాయి. వీటిలో యాటిఆక్సిడెంట్లు విరివిగా లభిస్తాయి.

ఎలా తినాలి? : ఉడకబెట్టిన బీన్స్‌ను స్నాక్స్‌గా తీసుకోవచ్చు. లేదా సూప్‌లు, సలాడ్‌లలో కలిపి కూడా తినవచ్చు.

బీట్‌రూట్ : బీట్‌రూట్‌లలో ఫోలేట్, మాంగనీస్, పొటాషియం తగిన మోతాదులో ఉంటాయి. శక్తివంతమైన యాంటి ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. వీటిని ఎక్కువగా తినడం వల్ల రక్తవ ృద్ధి కూడా ఉంటుంది.

ఎలా తినాలి? : పచ్చి బీట్‌రూట్ తురుమును సలాడ్‌లలో కలిపి, లేదా కొత్తిమీరతో తినవచ్చు.

బ్లూబెర్రీస్ : బ్లూబెర్రీలలోని పీచు, యాంటి ఆక్సిడెంట్లు వాపు, నొప్పులను తగ్గిస్తాయి. ఇది గుండెజబ్బులను నివారించడమే కాకుండా పెద్దపేగు క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది కూడా.

ఎలా తినాలి? : ఓట్స్, మొలకలు, పెరుగన్నంతో కలిపి తినవచ్చు. లేదా బేకింగ్ కోసం వాడవచ్చు.

పెరుగు : దీనిలోని మంచి బాక్టీరియా జీర్ణక్రియకు ఉపయోగపడుతుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీనిలో ప్రొటీన్లు, కాల్షియం చాలా ఎక్కువ.

ఎలా తినాలి? : అన్నంలో కలుపుకొని తినడమే కాకుండా పండ్లముక్కలు వేసుకుని కూడా తినవచ్చు. కొత్తిమీర చల్లుకుని తిన్నా బావుంటుంది. తాజా పెరుగును అలాగే తినేయవచ్చు.

కోడిగుడ్లు : కోడిగుడ్లలో ప్రొటీన్లు, ఫ్యాటీ ఆమ్లాలు, విటమిన్లు, మినరల్స్ సమ ృద్ధిగా ఉంటాయి.

ఎలా తినాలి? : బాగా ఉడకబెట్టి, మెత్తగా చేసి, అందులో కొద్దిగా ఉప్పు చల్లి, ఆలివ్ నూనెతో కలిపి తింటే మంచిది.

మెంతులు : ఇవి రక్తంలో గ్లూకోజ్ నిల్వలను తగ్గిస్తాయి. వీటిలో ఉండే పీచుపదార్థాలు చెడు కొవ్వు, ట్రైగ్లిజరైడ్స్ పెరగకుండా నివారిస్తుంది.

ఎలా తినాలి? : ఒక టేబుల్ స్పూన్ మెంతిపిండిని చపాతీపిండిలో కలుపుకోవచ్చు. లేదా తగినంత పిండిని ఇతర కూరల్లో వేసుకోవచ్చు.

వెల్లుల్లి : ఒక టేబుల్ స్పూన్ పచ్చి వెల్లుల్లిని రోజూ క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా చెడుకొవ్వును, అధిక రక్తపోటును తగ్గించుకోవచ్చు.

ఎలా తినాలి? : వీటిని అతి చిన్న ముక్కలుగా తరిగి సలాడ్‌లలోను, సూప్‌లలోను, సాస్‌లోను కలుపుకోవచ్చు.

అల్లం : రక్తప్రసరణకు తోడ్పడే అల్లం కీళ్లవాతం, గుండెజబ్బులు, తలనొప్పులు, తిమ్మిరిని కూడా తగ్గిస్తుంది.

ఎలా తినాలి ?: సూప్‌లలో, సాస్‌లలో కలుపుకొని తినొచ్చు. టీలో వేసుకోవచ్చు. ప్రతిరోజూ ఒక టేబుల్ స్పూన్ అల్లం తప్పనిసరిగా తినాలి.

తేనె : మన జీర్ణకోశంలో ఉండే మంచి బాక్టీరియాను పెంచుతుంది తేనె. అంతేకాదు, శ్వాసకోశ సంబంధమైన ఇబ్బందులను తగ్గించడానికి కూడా పనికొస్తుంది.

ఎలా తినాలి? : పెరుగుతోనో, టీలోనో లేదా బ్రెడ్‌పైన రాసుకుని గాని తినవచ్చు.

పుట్టగొడుగులు : వీటిలో కేలరీలు చాలా తక్కువ. శక్తివంతమైన యాంటి ఆక్సిడెంట్లు, విటమిన్లు ప్రత్యేకించి విటమి బి, మినరల్స్ ఎక్కువగా ఉంటాయి.

ఎలా తినాలి? : ఆలివ్ నూనెలో వేయించుకుని, ఇంట్లో చేసుకున్న పిజ్జా, పాస్తాల మీద చిన్న చిన్న ముక్కలుగా చల్లుకుని తినవచ్చు.

ఓట్స్ : వీటిలో పీచు బాగా ఉంటుంది. గుండెకు ఆరోగ్యాన్నిచ్చే త ృణధాన్యాలలో ఇది ఒకటి. ఎల్‌డీఎల్ కొవ్వును కరిగిస్తుంది.

ఎలా తినాలి? : పాలలో కలిపి, తేనెలో కలిపి, ఇతర ధాన్యపు మొలకలతో కలిపి రకరకాల పదార్థాలు చేసుకుని తినవచ్చు.

గుమ్మడి గింజలు : వీటిలో ప్రొటీన్లు, పీచు, మంచి కొవ్వు, స్టిరాల్స్ ఉన్నాయి. ఇవి ఎల్‌డిఎల్ కొవ్వును కరిగిస్తాయి.

ఎలా తినాలి? : సలాడ్‌లతో కలిపి లేదా వేడిగా మిగిలిన ధాన్యాలతో కలిపి తినవచ్చు.

# విశుద్ధ భక్తులుగా మార్చే భక్తిమంత్రం దామోదర దివ్య లీల!



పరమ పవిత్రమైన కార్తీకమాసానికే 'దామోదర మాసమని' కూడా పేరు. వైష్ణవ సంప్రదాయాన్ని పాటించేవారిలో కొందరు ఈ ప్రత్యేక మాసాన్ని పౌర్ణమినుండి పౌర్ణమివరకు, మరికొందరు అమావాస్యనుండి అమావాస్య వరకు జరుపుకుంటారు. ఈ మాసం పొడుగునా భక్తులు శ్రీకృష్ణుడిని దామోదరుడిగా కొలవడం విశేషం. తల్లి యశోద చేతిలో బద్ధుడై తాడుతో రోకలికి కట్టేయించుకున్న చిన్ని కృష్ణుని లీలనే 'దామోదర లీల'గా ప్రసిద్ధి చెందింది. ఆ విశేషాలే ఈవారం ఇక్కడ.

గోష్టే దామోదర ఇతి గోపీభిః పరిగీయత

శ్రీకృష్ణునికిగల ఈ దామోదర నామం గొప్పతనాన్ని ఈ శ్లోకం చక్కగా వివరించింది. శ్రీకృష్ణుడు ఏ విధంగా భక్త పరాధీనుడో 'దామోదర లీల' చాటుతుంది. శ్రీకృష్ణుడు దేవాదిదేవుడైనా, దేవతామూర్తులు అందరూ వారి ఆధీనంలోనే వున్నా తన విశుద్ధభక్తురాలైన యశోదమ్మకు మాత్రం తానే బద్ధుడయ్యాడు. అదెలా అన్నదే ఇక్కడ అత్యంత ఆసక్తికరం. యశోదా కృష్ణుల మధ్యగల ఈ వాత్సల్యరసాన్ని శ్రీల ప్రభుపాదులవారు గొప్పగా వ్యాఖ్యానించారు. 'దేవదేవుడైన శ్రీకృష్ణుని లీలలతో కలిగే సంభ్రమాశ్చర్యాలకు ఇదొక ఉదాహరణ. సకల సర్వావస్థలలోనూ భగవంతుడు భగవంతుడే. తాను దేవాదిదేవుడైనా సరే, తన శుద్ధభక్తుని ముందు మాత్రం ఒక ఆటవస్తువుగా మారతాడు. విశుద్ధభక్తులైనవారు కేవలం అంతటి నిర్మలమైన ప్రేమభావనతోనే శ్రీకృష్ణునికి భక్తిపూర్వక సేవలు చేస్తారు. ఆ సమయంలో ఆ శుద్ధభక్తులు ఒక్కోసారి భగవంతుని నిజస్థితినీ మరచిపోతుంటారు. సహజ అనురాగంతో, అప్రయత్న పూర్వకంగా, ఐశ్వర్యభావ రహితంగా వారు చేసే ఆరాధనలను భగవంతుడు మరింత ప్రియంగా స్వీకరిస్తాడు.

భగవంతుడు ఎప్పుడు అతిప్రసన్నుడవుతాడు?

సాధారణంగా, ఎక్కువ మంది భక్తులు భగవంతుణ్ణి ఐశ్వర్యభావంతోనే సేవిస్తుంటారు. కానీ, భక్తుడు తన విశుద్ధమైన ప్రేమానురాగాల కారణంతో 'భగవంతుడు తనకన్నా అంత ముఖ్యుడు కాదని' తలుస్తుంటాడు. అప్పుడే ఆ దేవదేవుడు అతిప్రసన్నుడవుతుంటాడు. ఆదిధామమైన గోలోక బృందావనంలో ఇలాంటి భావనలోనే దామోదర లీలలు సాగాయి. కృష్ణుని స్నేహితులు అతనిని తమలో ఒకనిగానే భావించారు. మర్యాదపూర్వకమైన ప్రత్యేకతలు చూపాలని అనుకోలేదు. అదే విధంగా, విశుద్ధభక్తులైన శ్రీకృష్ణుని తల్లిదండ్రులుకూడా అతనిని తమ పిల్లాడిలానే భావించారు. తల్లిదండ్రుల చివాట్లనూ 'వేదమంత్రాల ప్రార్థనలకన్నా ప్రియంగా' విన్నాడు. జనసామాన్యాన్ని ఆకర్షించే నిమిత్తం దివ్యధామమైన గోలోక బృందావనంలోని తన నిత్యలీలలను ప్రదర్శించేందుకు ఆ దేవదేవుడైన శ్రీకృష్ణుడు ఈ భౌతిక జగత్తులో అవతరించినపుడు తన తల్లి యశోదకు సంపూర్ణ ఆధీనతనే ప్రదర్శించాడు. వెన్నకుండలను పగులగొట్టి అందులోని వెన్నను మిత్రులకు, తోటి ఆటగాళ్లకు, బృందావనంలోని భాగ్యవంతమైన కోతులకు పంచి పెట్టి, యశోదమ్మ కూడబెట్టిన వెన్నను పాడు చేసేవాడు.

కన్నీటి పర్యంతమైన కృష్ణుడు

యశోదమ్మ అది చూసి, ప్రేమతో తన పుత్రునిపట్ల ఒక బూటకపు శిక్షను ప్రదర్శించాలని అనుకుంది. సాధారణంగా, ఇండ్లలో జరిగే విధంగా 'ఒక తాడు తెచ్చి బంధిస్తున్నానని' కృష్ణుడిని భయపెట్టింది. యశోదమ్మ చేతిలోని తాడును చూసి భగవంతుడు భయంతో తల దించుకొని, సామాన్య బాలుని వలె ఏడవటం ప్రారంభించాడు. ఆ కన్నీటితో కంటి కాటుక చెదరిపోయింది. కన్నీరు చిన్నిబుగ్గలపై ఏకధాటిగా కారసాగింది. శ్రీకృష్ణుని దివ్యస్థితిని గురించి తెలిసిన కుంతీదేవికి ఈ సన్నివేశం అత్యంత ప్రియంగా తోచింది. వాస్తవానికి, శ్రీకృష్ణుడు భయానికే భయం కలిగించేవాడైనా తనను శిక్షించాలనుకున్న తల్లిని చూసి భయపడ్డాడు. కుంతీదేవికి ఆ దేవదేవుని దివ్యత్వం తెలుసు. యశోదమ్మ ఇవేవీ పట్టించుకోలేదు. ఆమె స్థితి కుంతీదేవికన్నా ఉన్నతమైంది. యశోదమ్మ భగవంతుడినే తన పుత్రునిగా పొంద గలిగింది. అయితే, తన పుత్రుడు భగవంతుడనే విషయాన్ని యశోదమ్మ మరచిపోయేలా చేసింది ఆ దేవదేవుడే. ఒకవేళ ఆమెకు శ్రీకృష్ణుని దివ్యత్వమే తెలిసి వుంటే అతనిని శిక్షించడానికి సంకోచించేది. కానీ, తాను తన ప్రియమైన తల్లిముందు బాల్యచేష్టలను ప్రదర్శించాలని శ్రీకృష్ణుడు తలచడం వల్ల ఆ విషయాన్ని యశోదమ్మ మరచిపోయేలా చేశాడు.

ఎంతటి అదృష్టవంతురాలో..

ఆ తల్లి తనయుల నడుమ వాత్సల్య భావన అక్షరాలకు అందనిది. అత్యంత సహజాతి సహజంగా అది వెల్లడైంది. ఈ సంఘటనను తలచుకున్న కుంతీదేవి మోహపరవశురాలైంది. ఆ తల్లీ తనయుల ప్రేమను కీర్తించడం కన్నా మరొకటి చేయలేకపోయింది. సర్వశక్తి సంపన్నుడైన శ్రీకృష్ణుడినే ప్రియపుత్రునిగా అదుపులో వుంచగలిగిన యశోదమ్మ ప్రేమస్థితి అద్వితీయం, అనిర్వచనీయం. చరాచర జగత్తులోని సమస్త ప్రాణులకూ ముక్తిని ప్రసాదించేవాడైన ఆ దేవదేవునితో బ్రహ్మదేవుడు గాని, పరమశివుడు గాని, చివరకు అర్థాంగి సాక్షాత్తు లక్ష్మీదేవి గాని పొందని దుర్లభమైన కృప తల్లి యశోద పొందింది (శ్రీమద్భాగవతం: 10.9.20). శ్రీల ప్రభుపాదవంటి గొప్ప విశుద్ధభక్తుని మార్గనిర్దేశకత్వంలో 'మనమూ శ్రీకృష్ణునిపై అంతటి గొప్పభక్తిని కలిగివుందాం'.



అంతటి నిర్మల భక్తుడు మాత్రమే కృష్ణభక్తిని జాతి, కుల, మత బేధాలకు అతీతంగా సమస్త మానవాళికీ ప్రసాదించగలడు.

భగవంతుడు ఒక్కడే!

ఎంతోమంది తాము భగవంతుడవ్వాలనే కోరికతో ఆధ్యాత్మికంగా అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. అలాంటి వారికి చివరకు మిగిలేది వట్టి ప్రయాస మాత్రమే. ఎందుకంటే, జీవాత్మ ఎన్నటికీ భగవంతుడు కాలేడు గనుక. భగవంతుడనేవాడు ఎన్నటికీ ఒక్కడే. జీవాత్మలమైన మనమంతా భగవంతుని అంశా స్వరూపులం. పరమాత్మ ముందు జీవాత్మ అత్యంత అల్పం. కేవలం మనలోని అహంకారమే మనం పరమాత్మతో సమానమనే భావనను కలిగిస్తుంటుంది. ఇది మానవుని అతిపెద్ద భ్రమ. కానీ, భక్తులు మాత్రం తమకుగల విశుద్ధమైన ప్రేమతో యశోదమ్మలా భగవంతుణ్ణే జయిస్తుంటారు. ఇది శ్రీకృష్ణుడు తన భక్తులపై చూపే కారుణ్యవర్షం. యశోదమ్మ పొందిన ఈ మహద్భాగ్యాన్ని శుకముని కొనియాడిన తీరు అపురూపం.

# అభ్యాస నిష్ఠతోనే ఆధ్యాత్మిక పరిమళం!



అభ్యాసమంటే ఉద్దేశపూర్వకంగా, నియమబద్ధంగా పదేపదే చేసే ప్రయత్నం. మనిషి జీవితం సంస్కృతి, నాగరికతలతో నిర్మితమయ్యేది కాబట్టి, మారే వ్యావహారిక విలువలను, సాంకేతిక నైపుణ్యాలను ఎప్పటికప్పుడు అలవరచుకొని సమర్థ జీవనం గడపవలసి ఉంటుంది. కాలం గడిచేకొద్దీ ఈ మార్పుల వేగం పెరుగుతుండటం వల్ల వాటికి అనుగుణంగా మనిషి తన అభ్యాస నేర్పునూ పెంచుకోవలసి వుంటుంది. ప్రాతఃకాలంలో చేసే అభ్యాసం అనతికాలంలో సత్ఫలితాన్నిస్తుందన్నది అనుభవజ్ఞుల మాట. ఇతర జీవులలో సహజాతాల పాత్ర ఎక్కువకానీ, మనిషి జీవనంలో అభ్యాసానిదే ప్రధానపాత్ర. అది ఐహిక విషయమైనా, ఆముష్మిక విషయమైనా. సాధారణంగా ఐహిక విషయాలలో ఒకటి నేర్చుకొనడానికి చేసే చక్రీయకృషిని 'అభ్యాసం' అంటాం. ఆముష్మికాంశాలలో ఒక దిశలో స్వభావగతంగా ఎదగడానికి చక్రీయంగాగానీ, నిరంతరంగాగానీ చేసే కృషిని 'సాధన' అంటాం. ఏదేని విషయాన్ని నేర్చుకొనడంలో, నేర్చుకొన్నది దోషాలు తొలగి బలపడటంలో, బలపడింది అవగాహనలో వికసించడంలో, అట్లా వికసించింది మన స్వభావంగా మారడంలో 'అభ్యాసమే' కీలక ఊతమై నిలుస్తుంది.

అప్పుడు మనం నేర్చుకొన్నది సందర్భోచితంగా, సహజంగా, సమర్థంగా, అప్రయత్న ప్రవర్తనగా ప్రకటితమవుతుంది. 'అభ్యాసం కూసు విద్య' అన్న నానుడికి అసలు అర్థం ఇదే. ఇంగ్లీషులో దీన్నే 'సెకండ నేచర్' అంటారు. అభ్యాసానికి ముందు నిర్ధారిత విషయ పరిజ్ఞానం, ప్రయోగ మార్గదర్శనం అనుభవజ్ఞులైన గురువుల నుండి తప్పనిసరిగా పొందవలసిందే. లేకుంటే కృషి సరైన దిశలో సాగక సత్ఫలితాలకు బదులు దుష్ఫలితాలు వచ్చే ప్రమాదం ఉంటుంది. అందుకే అంటారు మనవాళ్ళు, 'గురువు లేని విద్య గుడ్డివిద్య' అని. సాధారణంగా అభ్యాస స్థాయి వ్యక్తి వయసు, మానసిక పరిణతి, పట్టుదలపైన ఆధారపడి ఉంటుంది. మనకు అందే, మనం పొందే ప్రేరణాబలం వాటి పరిమితులను కొంతవరకు చెరుపగలుగుతుంది.

అభ్యాసం కుంటుబడకుండా సవ్యంగా, సబలంగా సాగడానికి తదనుకూలమైన ఆహార అలవాట్లు, పరిసరాలు, సాంగత్యం వంటివీ అత్యవసరం. ఈ విషయంలో జాగ్రత్తపడకుంటే తగు స్థాయి ఫలితాలు సంప్రాప్తించకపోగా, వైఫల్యమూ ఎదురవవచ్చు. అభ్యాస నాణ్యతను, ఉన్నతిని నిర్ణయించే ఇంకొక అతి ముఖ్యమైన విషయం 'అభ్యాసకుడి వైఖరి' (ఆటిట్యూడ్). ఇది స్వార్థపూరితమైతే అభ్యాసం తీవ్ర ఏకాగ్రతతో సాగినా, ఆశించిన ఫలం సంపూర్ణంగా లభించినా, ఆ ఫల వినియోగం పరహితాన్ని మరచి అహంకారంతో, అత్యాశతో, భయక్రోధాదులతో సాగి పాపాన్ని మూటకడుతుంది. పర్యవసానంగా అది సాధకుని వినాశనానికే దారితీస్తుంది. ఒకవేళ ఈ వైఖరి పరహితార్థమైందైతే ఆ ఫల వినియోగం సకల సజ్జన సుఖాపేక్షతో, ప్రేమ, సంతోషం, తృప్తి వంటివాటితో సాగి పుణ్యాన్ని మోసుకొస్తుంది.

ఈ నిస్వార్థ వైఖరే నిరంతరం అంతఃప్రేరణగా ప్రజ్వలిస్తూ అభ్యాసాన్ని పవిత్రనిష్ఠగా, నిరవధికంగా కొనసాగింపజేస్తుంది. అలాంటి అభ్యాసమే జీవన కౌశలాలను పదునుపరచి, మూల్యాలను మెరుగుపరచి, సమర్థతతో సమాజంలో ఆదర్శప్రాయునిగా నిలిపి, అనుభూతిలో సంతృప్తిని నింపి, సంస్కారాలకు పుణ్యబలాన్నిచ్చి జన్మను సార్థకం చేస్తుంది. మన జీవన విధానంలోకానీ, పలు రకాల అభ్యాసాలలోకానీ ఆధ్యాత్మిక ప్రభను అంటే ప్రకృతిపట్ల, సమాజం పట్ల, వాటి శాసనసూత్రమైన ఈశ్వర శక్తిపట్ల ఆర్ద్ర, అభేద, ఆత్మీయ, అనన్య భావనను ప్రతిష్ఠింపజేయాలి.




## సకల ఐశ్వర్య ప్రదాయకం

# ఓం శ్రీం శ్రియై నమః

సువర్ణవృద్ధిం కురు మే గృహే శ్రీః
సుధాన్యవృద్ధిం కురు మే గృహే శ్రీః
కళ్యాణవృద్ధిం కురు మే గృహే శ్రీః
విభూతి వృద్ధిం కురు మే గృహే శ్రీః

ధనం, ధాన్యం, పుత్రులు, మిత్రులు, బంధువులు, వాహనాలు, భృత్యులు, దాసీజనం మొదలైన వానిని 'అష్ట ఐశ్వర్యాలు' అని పూర్వకాలంలో అనేవారు. ప్రస్తుత కాలంలో ఆరోగ్యం, సంతోషం, సంతృప్తి, ప్రశాంతత, ధైర్యం, జ్ఞానం, విద్య, శక్తి మొదలైన వానిని 'అష్ట ఐశ్వర్యాలు'గా గుర్తించాల్సి ఉంది. మొదటివి కనిపించే ఐశ్వర్యాలు కాగా, తర్వాతివి కనిపించకుండా మనలోనే ఉండి మనలను ప్రేరేపించి, మన స్థాయిని పెంచే ఐశ్వర్యాలు. ఇవన్నీ మనలో, మనతోనే ఉండాలంటే మనం వాటికి మూలమైన పాంచభౌతిక శక్తితో కలిసి ఉండాలి. కనిపించే సంపదలన్నీ అనుభవిస్తుంటే అయిపోతుంటాయి. కనిపించని సంపదలు ఎంత అనుభవించినా తరగకుండా ఉంటాయి. సంతోషం, ధైర్యం, ఆరోగ్యం, జ్ఞానం మొదలైన వాటన్నిటికీ లెక్కలు కట్టడం అసాధ్యం. ఇవి తరగని సంపదలు. ఇంకా పెరుగుతూనే ఉంటాయి. వాటిని ఇంకా పెంచుకుంటూ పోవాలి. అవి పెరుగుతుంటేవ్యక్తిలో శక్తి పెరిగి, ఆనందాత్ముడవుతుంటాడు.

మనలోని, మన చుట్టూ వున్న పాంచభౌతిక శక్తికే 'శ్రీం' అని పేరు. ఆ శక్తితో మనం ఎంత ఎక్కువసేపు గడిపితే అంతగా మనలోకి ప్రసరించి, మన మానసిక, భౌతిక శరీరాలను సమన్వయం చేస్తుంది. ఈ లోకంలో మనం శక్తివంతులం అనిపించుకోవాలంటే శరీరానికి, మనసుకు రెండిటికీ శక్తి ఉండాల్సిందే. పార్వతిగా, లక్ష్మిగా, సరస్వతిగా భావించే మూలరూపమైన ఆ 'శ్రీమాత'ను నిరంతరం ఉపాసిస్తే ఈ కనిపించే, కనిపించని సంపదలు, ఐశ్వర్యాలన్నీ మనతోనే ఉంటాయి. పాంచభౌతిక శక్తిలోనే సంపదలన్నీ ఇమిడి ఉంటాయి. అందుకే ఆ శక్తి స్వరూపిణి అయిన శ్రీమాతను 'ఓం శ్రీం శ్రియై నమః' అనే మంత్రంతో ఆరాధిద్దాం. ధన కనక వస్తు వాహన పుత్ర పౌత్రాది దృశ్య సంపదలు అపరిమితంగా మనతో చేరడానికి శక్తి, జ్ఞానం, ధైర్యం, సంతృప్తి మొదలైన అదృశ్య సంపదలు మనతోపాటే ఉండటానికి కనీసం ఒక గంట ఈ జపం చేద్దాం. అవసరాన్నిబట్టి దీక్షతో లక్షల సంఖ్యలో జపిస్తే సర్వ దారిద్ర్యాలు దూరమవుతాయి.

# శ్రీ అరవిందుల తత్త దర్శనం!

సాధన త్రికరణ శుద్ధిగా వుంటే యోగమార్గంలో ఫలితం నూరు శాతం లభిస్తుంది. 1926లో ఇవాళ్టి (24 నవంబర్) రోజున రాత్రి 8 గంటల వేళ శ్రీకృష్ణుడు నేరుగా నడిచి వచ్చి శ్రీ అరవిందుని హృదయంలోకి ప్రవేశించాడు. ఆయన తుదిశ్వాస విడిచేవరకు పరమాత్మ అక్కడే నివాసమున్నాడు. ప్రతి సంవత్సరం '24 నవంబరు'ను శ్రీ అరవిందాశ్రమం వారు 'సిద్ధిదినం'గా పాటిస్తారు. నిజానికి ఈ రోజును 'శ్రీకృష్ణారవింద సంయోగ దినం'గా భావించాలి. శ్రీ అరవిందులకు 1908 ప్రాంతంలో విష్ణు భాస్కర లేలే అనే యోగి పుంగవునితో పరిచయమైంది. లేలే మహాశయుడు తనకు హఠయోగం నేర్పాడు. ధ్యానమార్గాన్ని చూపాడు. 'ధ్యానం వేళ ఆలోచనలేవీ పెట్టుకోవద్దు. నీ మెదడును నువు బయటి పదార్థం వలె చూస్తూ ఉండు. మెదడులోకి ఆలోచనలు ఒకటొకటిగా వస్తుంటవి. అవి నీ అంతర్నేత్రానికి కనపడుతూ వుంటాయి. వచ్చిన ఆలోచనలను వచ్చినట్టుగా బయటకు పారద్రోలు. తదుపరి నీ మేధ నిశ్చలమవుతుంది' అన్నది ఆ గురువు ఉద్బోధ. శ్రీ అరవిందులు అక్షరాలా దీనిని అమలు జరిపారు. ధ్యానం మొదలుపెట్టిన మూడోరోజే తథాగతుడు ప్రవచించిన నిర్వాణస్థాయికి శ్రీ అరవిందులు చేరుకొన్నారు. అలీపూర్ కుట్రకేసులో విచారణ ఖైదీగా ఆయన కారాగారవాసం అనుభవించారు. అక్కడ వారికేమీ పనిలేదు. విష్ణు భాస్కర లేలే ఉపదేశించిన మార్గంలో పూర్తిస్థాయిలో సాధన చేశారు. గీతాధ్యయనమూ చేశారు. కారాగారంలో ఆయనకు 'శ్రీకృష్ణ దర్శనం' లభించింది. ఆయనకు తోటి ఖైదీలు, పోలీసులు, జైలరు, తనకు అనుకూలంగా-ప్రతికూలంగా కేసును వాదిస్తున్న ప్రతి ఒక్కరూ శ్రీకృష్ణునివలెనే కనపడసాగారు. తన పక్షాన తాను ఒక్క వాక్యమైనా మాట్లాడలేదు. న్యాయమూర్తి శ్రీ అరవిందుని నిరపరాధిగా విడుదల చేశారు. ఈ అనుభవంతో ఆయన జీవితలక్ష్యమే మారిపోయింది. అరవిందుని కార్యరంగం స్వాతంత్ర్య



పోరాటం నుండి ఆధ్యాత్మిక రంగానికి మారింది. 'మన్ను తిన్నాడని' బాలకృష్ణునిపై అభియోగం. 'తినలే'దన్నాడు కన్నయ్య. 'నోరు తెరువు చూస్తా' అన్నది యశోద. ఆ చిన్నినోట్లో పద్నాలుగు భువనాలు ఆమెకు దర్శనమిచ్చాయి. శ్రీ అరవిందులు తన ధ్యానసాధనలో వీటినే దర్శించారు. అక్కడి వాతావరణ పరిస్థితులు, జీవుల స్థితిగతులను అన్నిటినీ ఆయన ఆంగ్లభాషలో రచించిన 'సావిత్రి' మహాకావ్యంలో మనం చదువవచ్చు. 'మహాభారతం'లోని 'సావిత్రి-సత్యవంతుల' కథ అంతా ఆయనకు దృశ్యకావ్యంలా దర్శనమిచ్చింది. సృష్టి, స్థితి, లయలకు చెందిన సరంజామా మొత్తం వారికి ఆ కథలో గోచరించింది. ఈ భూమిపై నివసించే జీవజాలమంతటికీ ఉత్కృష్ట ప్రాణి మానవుడేనని మనందరి విశ్వాసం. శ్రీ అరవిందుల దృష్టిలో మనం అధమశ్రేణి మానవులం. ఉత్కృష్ట మానవుడింకా ఉద్భవింపవలసే వున్నది. మన దేహంలోని జీవాత్మ.. పరమాత్మ స్వరూపమే అని మనలో కొందరం భావిస్తున్నాం. ఉత్కృష్ట మానవుడు ఈ భావనను నిరంతరమూ అనుభవిస్తుంటాడు. ఈ అనుభవానికి సంబంధించిన అనుభూతికి మినహాయింపులు ఉండవు. భూలోకంలోని మానవులందరూ స్వర్లోక జీవులకువలె తాము పరమాత్మ అంశ అన్న నిరంతర స్పృహతో జీవిస్తుంటారన్నమాట. 'అతిమానస అవతరణం' ద్వారా ఈ ప్రక్రియ సాధ్యమవుతుందని శ్రీ అరవిందులు చెప్పి వున్నారు. దానికోసం వారు తమ తపస్సు మొత్తాన్ని ధారపోశారు. మనం చేసే ప్రతి పనినీ భగవంతుడు మన ఎదురుగా నిల్చొని చూస్తున్నాడన్న భావనతో చేస్తే చాలు, 'అతి మానస అవతరణం' సాకారమై భువి దివిగా మారిపోతుంది.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101